సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
శుక్రవారం 12, జులై 2024




## దేశంలోని ఆస్పిరేషన్ జిల్లాలకు ఆదర్శంగా భద్రాద్రి జిల్లా ఉండాలి

- జిల్లాలో పర్యటించిన డాక్టర్ యోగితారానా





2 లో..

# రేషన్ డీలర్ల రహస్య దందా

## -దళారులతో కలిసి అక్రమ వ్యాపారం



2 లో..

టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలో ఉన్న రేషన్ షాపులలో నుంచి రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. రేషన్ డీలర్లు, దళారులు ఒక్కటై కలిసి సొమ్ము చేసుకుంటున్నారు. దళారులు రాత్రి వేళల్లో మండలం దాటించి డబ్బులు సంపాదిస్తున్నారు.టేకులపల్లి మండల వ్యాప్తంగా మొత్తం 21 రేషన్ షాపులు ఉండగా రేషన్ డీలర్లు ఒక గ్రూప్ గా ఏర్పడి తమ వ్యాపారాన్ని దర్జాగా సాగిస్తున్నారు.

## నిత్య కృషివలుడు... చైర్మన్ దమ్మాలపాటి

- ప్రజల ఆరోగ్యమే తనకు ముఖ్యం అంటున్న చైర్మన్
- వేకువ వజామున్నే పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ
- జగదాంబ సెంటర్ నుండి బుగ్గ వాగు వరకు సైడ్ కాలువలు శుభ్రం



2 లో..

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ట్రాలీ పట్టివేత

- 35 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం
- డీలర్, ట్రాలీ యజమానిపై కేసు నమోదు



3 లో..

## పోలీసుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

-ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్న జిల్లా ఎస్పీ
-ఆదివాసి చిన్నారులకు దుస్తులు పంపిణీ
-చెన్నాపురం పాఠశాలను సందర్శించిన ఎస్పీ
-సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు సహకరించొద్దు
-చిన్నారులతో కాసేపు సరదాగా గడిపిన ఎస్పీ,ఎఎస్పీ



2 లో..

# రేషన్ డీలర్ల రహస్య దందా....

వాటిలో జిసిసి పరిధిలో ఉన్న ఐదు షాపులు మిగతావి 16 కాంట్రాక్ట్ డీలర్ల దందా జోరుగా సాగుతుంది మండల వ్యాప్తంగా గ్రూప్ గాఏర్పడి తమ వ్యాపారాన్ని దర్జాగా సాగిస్తున్నారు. మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో పాటు బస్ సౌకర్యం లేని తండా గ్రామాలను కలుపుకొని ప్రధానంగా టేకులపల్లి మండల కేంద్రాన్ని అడ్డాగా చేసుకొని పలు గ్రామాలలోని రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుంచి నేరుగా కిలో రూ 10 నుంచి రూ 12 ల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన బియ్యం ను అనుకూలమైన సమయంలో గ్రామాలలోని రైస్ మిల్లుల్లో గుండా బియ్యం దందా చేసే వ్యక్తి కి కిలో రూ 15 చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, పౌర సరఫరా శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఫిర్యాదు చేస్తే తప్ప తనిఖీ చేసే పరిస్థితి లేదు. అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరించడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డీలర్ల నుంచి ప్రతి నెల అధికారులకు మామూళ్లు ముదుతున్నట్లు కూడా ఆరోపణలు.

**-ప్రజా పంపిణీ వ్యవస్థ పై పర్యవేక్షణ కరువు..**

ప్రజా పంపిణీ వ్యవస్థ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డీలర్ల దందా అడ్డు లేకుండా పోతుంది. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. రేషన్ డీలర్లు కొనుగోలు చేసిన బియ్యం క్వింటాళ్ల కొద్దీ దళారులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు కానీ, పౌర సరఫరా శాఖ అధికారులు కానీ ఏనాడు రేషన్ షాపులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. రేషన్ డీలర్లు బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూసేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ యంత్రాలు తీసుకువచ్చింది.అయినా కూడా వారి దందా మాత్రం ఆగడం లేదు. వేలిముద్రలు వేసి బియ్యం తీసుకోవాల్సిన వినియోగదారులు అక్కడే డీలర్ కు విక్రయిస్తున్నారు. ప్రతి నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేయాల్సి ఉన్న కొంతమంది డీలర్లు వారం రోజులు మాత్రమే పంపిణీ చేస్తున్నారని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ప్రతి నెల రేషన్ షాపులకు వచ్చిన కోటా ఎంత..? వినియోగదారులు తీసుకున్నవి ఎన్ని..? మిగిలినవి కూడా ఎంత..? అనే లెక్కలు తెలుస్తున్నాయి. కానీ పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం షాపులను తనిఖీ చేయడం లేదు. పంపిణీ అయిన కోటా కన్న పోను మిగిలిన కోటాకు మించి షాపులోనే ఉంటున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. రాత్రి వేళల్లో డీలర్లు షాపుల నుంచి దళారులకు విక్రయిస్తున్నారు. బియ్యం దందా చేసే వాళ్ళు ఎక్కడెక్కడ ఉంటారో అధికారులకు తెలిసినప్పటికీ పెద్దగా పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్ బియ్యం దందాలో దళారులు, డీలర్లు లాభాలు గడిస్తున్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడం కారణంగానే రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లక్షల్లో జరుగుతున్న ఈ అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# దేశంలోని ఆస్పిరేషన్ జిల్లాలకు ఆదర్శంగా మన జిల్లా ఉండాలి





**– జిల్లాలో పర్యటించిన డాక్టర్ యోగితారానా,**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆస్పిరేషన్ జిల్లాలకు ఆదర్శవంతంగా మన జిల్లా ఉండాలని వ్యవసాయశాఖ జాయింట్ సెక్రటరీ, కేంద్ర ప్రభారి అధికారి డాక్టర్ యోగితారానా అధికారులకు సూచించారు. గురువారం సంపూర్ణత అభయాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ యోగితారానా, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌తో కలిసి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్బంగా సిగన్నభూపాలెం చెక్ డ్యామ్‌ను పరిశీలించి అక్కడ ఇంజనీరింగ్ అధికారులను డ్యామ్‌కు ఎన్ని నిధులు మంజూరు అయినవి, ఎంతవరకు పనులు పూర్తి అయినవి అడిగితెలుసుకున్నారు. అక్కడ వున్న రైతులతో ఆమె మాట్లాడుతూ చెక్‌డ్యామ్ పనుల నాణ్యత ఎలావుందీ ఎన్ని నిధులు మంజూరు అయినది ఎంతవరకు ఖర్చు అయినది తెలుసా అని అడిగి, ఇది మీ డబ్బులతో నిర్మిస్తున్న డ్యామ్ మీరు అధికారులని అడిగి తెలుసుకొని పర్యవేక్షించాలన్నారు. చెక్‌డ్యామ్‌కు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. రైతులు చెక్ డ్యామ్ అవతల వైపుకు వెళ్ళడానికి, పంటను తరలించాడని సరైన రహదారి లేదని రహదారి మంజూరు చేయవలసిందిగా కోరగా జిల్లా కలెక్టర్ ను పరిశీలించలసిందిగా ఆమె కోరారు. కలెక్టర్ రేపు ఎంపీడీఓ వస్తారు వచ్చి ప్రణాళిక తయారు చేస్తారని చెప్పారు. అనంతరం వేపలగడ్డ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీంచారు. అక్కడ వున్న మంచింటి వసతి ని పరిశీలించారు. అక్కడ వున్న గర్భిణీస్త్రీలు, పిల్లలతో ముచ్చటి%శీ%చారు. గర్భనిస్త్రీలతో మాట్లాడి వారికి పోషక ఆహారం, టీకాలు సమయానికి వేస్తున్నారా అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలను ఇప్పుడు ఎన్నో కాన్పు అని సరైన పోషకాహారం తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రెండవ కాన్పు అని చెప్పగా మొదటి కాన్పు ఎక్కడ చేయించుకున్నారు. సిజేరియనా, నార్మల్ డెలివరీ నా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిజేరియన్ అని చెప్పగా ఎందుకు సిజేరియన్ చేపించుకున్నారని ఏ ఆసుపత్రిలో చూపించుకున్నారని అనగా ప్రైవేటు ఆసుపత్రిలో అని బదులిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీకి అధిక ప్రాధాన్యత ఇస్తారని అందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో రిజిస్టర్ లను పరిశీలించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలను వారికి అందించే పోషక ఆహారం వివరాలను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో మొక్కను నాటారు. సర్వారం గ్రామంలోని ప్రాథమిక వైద్య కేంద్రం ను సందర్శించారు. అక్కడ ఏఎన్ఎం, ఆశావర్కర్లను వారు అందించే సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. హై రిస్క్ రిజిస్టర్ లో నమోదు సరిగా లేదు అని గమనించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మందుల పట్టికను పరిశీలించి అందులోని మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న మందుల పట్టికను తెలుగులో అందరికీ అర్థమయ్యే విధంగా బయట బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణకు ఏర్పాటుచేసిన కేంద్రమును ప్రారంభించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో ఆమెకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని తన మొదటి పోస్టింగ్ భద్రాచలంలో చేశానని, జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. జిల్లా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గుండాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను 100% సాధించాలని తెలిపారు. జాతీయ స్థాయిలో మన జిల్లాకు అవార్డులు సాధించాలని ఆమె తెలిపారు. వైద్యశాఖ అధికారులు మరియు మహిళా శిశు సంక్షేమ అధికారులు సమన్వయంతో పనిచేసే తక్కువ బరువు మరియు ఎత్తు ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరైన పోషకాహారం అందించడం ద్వారా పిల్లలను పోషకాహార లోపం నుండి ఆమె తెలిపారు. దీనికి గాను ఇంటింటి సర్వే నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1,85,000 మంది రైతులు ఐదు లక్షల 56 వేల ఎకరాల భూమి సాగులో ఉందన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించగా ప్రతి రైతు భూమి కి భూసార పరీక్షలు నిర్వహించాలని, కొత్తగూడెంలో భూసార పరీక్ష కేంద్రాని త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అప్పటివరకు వ్యవసాయ కళాశాలలోని పరీక్ష కేంద్రం ద్వారా భూసార పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని గ్రంథాలయాల్లో అంధ, మూగా, చెవిటి పిల్లల కోసం ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చెయ్యాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభారీ కార్యదర్శి పవన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కె.వి.కె సైంటిస్ట్ డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యశాఖ అధికారి చంద్రమౌళి, వ్యవసాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్జునరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, పశుసంవర్ధకశాఖ అధికారి పురందరేశ్వర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు, గుండాల ఎంపీడీవో సత్యనారాయణ, గుండాల ఎంఈఓ, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య కృషివలుడు... చైర్మన్ దమ్మాలపాటి

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–పట్టణ పారిశుద్ధ్య విషయంలో పట్టు వదలని విక్రమార్కుడిలా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పనులు చేయిస్తున్నారు. ఈ వర్షాకాలం సీజన్లో ప్రజలకు వ్యాధులు తోకకుండా గత వారం రోజులుగా పారిశుధ్య పనుల ను స్పెషల్ డ్రైవ్ గా తీసుకొని చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పని చేయిస్తున్నారు. జగదాంబ సెంటర్ సీతారామ టాకీస్ ఎదురుగా గల టిఫిన్ సెంటర్ల ముందు విపరీతమైన చెత్త జమ కావడంతో పారిశుధ్య పని వాళ్లతో క్లియర్ చేయించారు. అంతేకాకుండా కాలువ దాటి సిమెంట్ రోడ్డు మీదకు ఎవరు కూడా రావద్దని, దీని మూలంగా ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని ఆయన అన్నారు. కాల్వ దాటి వచ్చిన బడ్డీలను వెనకకు పెట్టించారు. అనంతరం అక్కడ జమ అయిన దుర్గంధపూరిత చెత్తను తొలగించారు. రోడ్ల మీద చెత్త వేయరాదని చెప్పినప్పటికీ కొందరు వ్యాపారులు మళ్లీ చెత్త పారవేస్తున్నారని, ఇప్పటికైనా గ్రహించి చెత్త వేయరాదని ఆయన సూచించారు. రోడ్డు పక్కన అక్కడక్కడ గుబురుగా పెరిగిన 4 దాచెట్లను కట్ చేయించారు.

# పోలీసుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని మావోయిస్టు ప్రభావిత గ్రామమైన చెన్నాపురంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ నేతృత్వంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఏఎస్పి అంకిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో చెన్నాపురం, ఎర్రంపాడు, బత్తినపల్లి, బట్టి గూడెం గ్రామాల ఆదివాసీలు వైద్య శిబిరంలో 150 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ముఖ్యంగా రక్తహీనతతో బాధపడుతున్న మహిళలను చిన్నారులను నిపుణులైన వైద్య బృందం పరీక్షించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఆదివాసి గ్రామాల ప్రజలలో అధిక శాతం రక్తహీనత వ్యాధి ఉన్నదని దీనిని నివారించడం కొరకు వైద్యుల సలహా మేరకు సరైన ఆహారం తీసుకొని మందులు వాడాలన్నారు.ఈ మధ్యకాలంలో చెన్నాపురం గ్రామంలో ఒక బాలింత రక్తహీనతతో మృతి చెందటం ఎంతో బాధాకరమని అవగాహన లోపం వల్ల ఆ తల్లి సరైన వైద్యం చేయించుకోకపోవడం వల్ల తన బిడ్డకు తల్లి లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని మూఢనమ్మకాలతో గ్రామాలలో నాటు వైద్యం చేయించుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. పొగ తాగే అలవాటు ఉన్నవారు చిన్నపిల్లల వద్ద, గర్భిణీల వద్ద పొగ తాగరాదని సూచించారు. చెన్నాపురం పరిసర ప్రాంత గ్రామాల్లోని చెన్నాపురం సిఆర్‌పిఎఫ్ క్యాంప్ వద్ద రూ 1కోటి వ్యయంతో ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, నిర్మాణ పనులు దాదాపు పూర్తికావచ్చాయని తెలిపారు. గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారికి తినబండారాలను,దుస్తులను అందజేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎస్పీ పాఠశాలలోని చిన్నారుల ప్రతిభ పాటవాలను పరిశీలించారు. శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాలకు చేరాలని చిన్నారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం సరిగా పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు పార్టీ సభ్యులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించవద్దని, వారు ప్రభుత్వాలు చేసే అభివృద్ధిని ఆటంకపరిచి ఆదివాసీలను తిరోగమనంలోకి తీసుకువెళ్తారని అన్నారు. ప్రభుత్వం ఆదివాసీ గ్రామాలకు విద్య, వైద్యం, రహదారులు వంటి అన్ని సదుపాయాలను కల్పిస్తున్నదని ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని కోరారు.

–రక్తహీనత రాకుండా జాగ్రత్త పడాలి.......

వైద్య శిబిరానికి సహకారం అందించిన భద్రాచలానికి చెందిన సురక్ష హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ శ్రీకాంతి, సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన లు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్నారని దీనిని అధిగమించడం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి వైద్య సిబ్బంది ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వేసుకుంటూ బలవర్ధకమైన ఆహారాన్ని, సీజనల్గా దొరికే పండ్లను తినాలని అన్నారు. కాన్పు ఆసుపత్రిలోనే చేయించుకోవాలని ఇంటి వద్దనే కాన్పు జరిగితే కాన్పు సమయంలో ఏవైనా సమస్యలు వస్తే బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. కాన్పు అయిన తర్వాత కూడా మూడు లేదా నాలుగు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గృహ ఆవరణలలో, వీధుల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. నీటి నిల్వలు ఉంటే దోమలు వృద్ధి చెంది మలేరియా డెంగ్యూ వంటి విష జ్వరాలు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సురక్ష ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లోకేష్, డాక్టర్ శ్రీకాంతి, సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సునయన, చర్ల సీమాంక్ సెంటర్ వైద్యులు డాక్టర్ సాయి వర్ధన్, చర్ల ఎస్ఐ నర్సిరెడ్డి, భద్రాచలం ప్రభుత్వ వైద్యశాల పిల్లల డాక్టర్, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**–అభివృద్ధే మా లక్ష్యం...... జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



మారుమూల గ్రామాల్లోని ఆదివాసీల అభివృద్ధే భద్రాద్రి జిల్లా పోలీసుల లక్ష్యం.వారికి ఎటువంటి ఆపద వచ్చిన మేము అండగా నిలబడతాము. మారుమూలన ఉన్న ఆదివాసి గ్రామాలలో ఉన్నత చదువులు చదివిన యువతను గుర్తించి వారికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తాం. ఎల్ డబ్ల్యూ ఈ నిధులతో నిర్మాణం చేపట్టి మధ్యలో ఆగిపోయిన రహదారులను పూర్తి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం తరఫున ప్రయత్నాలు చేస్తాము, వర్షాకాలం వరద ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ముంపు గ్రామాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది. ముంపు గ్రామాలలో వరదల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని ముంపు మండలాల్లోని పోలీసులకు ఆదేశాలు ఇచ్చాము. వరదల సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఆ ముప్పును కూడా నివారించేందుకు ప్రయత్నిస్తాము.

# మహిళలపై దాడులు చేస్తే 45 రోజుల్లోనే శిక్ష ఖరారు

- నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన
- లైంగిక దాడులు ఎవరు పాల్పడిన వెంటనే వందకు సమాచారం ఇవ్వండి
- విద్యార్థినిలు సెల్ ఫోన్‌లో అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వద్దు
- కొత్తగూడెం డిఎస్‌పి అబ్దుల్ రెహమాన్








చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- భారతదేశంలో నూతనంగా అమలైన చట్టాలను వాటి విధి విధానాలను విద్యార్థినీలకు అర్థమయ్యేలా కొత్తగూడెం డి.ఎస్.పి ఎస్కే అబ్దుల్ రెహమాన్ బుధవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం అమలు చేసిన చట్టాలనే ఇప్పటివరకు భారత ప్రభుత్వం అమలు చేస్తూ వచ్చిందని ఆ చట్టాలలో ఉన్న మార్పుల వల్ల ఎన్నో కేసులు పురోగతి సాధించలేకపోతున్నాయన్నారు. ఇప్పుడు భారత ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన నూతన చట్టాలు పగడ్బందీగా ఉన్నాయన్నారు. జులై ఒకటో తేదీ నుంచి అమల్లో ఉన్న నూతన చట్టం ప్రకారం ఎవరైనా మైనర్ బాలికలపై, మహిళలపై, వృద్ధులపై, అఘాయిత్యాలకు పాల్పడిన, హత్యలు చేసిన అట్టి వారిపై 45 రోజుల్లో నేర నిర్ధారణ చేసి వారికి ఉరిశిక్ష లేదా జీవిత ఖైదీ విధించే విధంగా చట్టాలను పగడ్బందీగా అమలు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల మానసిక స్థితిని గమనించాలన్నారు. విద్యార్థులు సెలవుల్లో ఇంటికి వెళ్లి వచ్చే సమయంలో వారు బయట లేదా కుటుంబంలో ఎవరి ద్వారా అయినా సమస్యలు ఎదుర్కొని ఇంట్లో చెప్పకుండా ఇక్కడికి వస్తుంటారని, అలాంటివారు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి వారి వద్ద పూర్తి సమాచారాన్ని సేకరించి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఇలా చేయడం ద్వారా దోషులను కఠినంగా శిక్షించే అవకాశం ఉంటుందన్నారు. నేరాన్ని తెలుసుకొని అది పోలీసు వారికి తెలియజేయకపోవడం కూడా నేరమే అవుతుందన్నారు. నేరానికి పాల్పడిన వారు మొదటి ముద్దాయి అయితే సమాచారం తెలిసి ఆ సమాచారాన్ని దాచిన వారు కూడా రెండో ముద్దాయిగా పరిగణించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థినిలు తమ సెల్ ఫోన్లో వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ లో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా బహిర్గతం చేయకూడదన్నారు. ఏదైనా తెలియని యాప్ల మీరు డబ్బులు గెలుపొందారని వెంటనే ఈ లింకుపై క్లిక్ చేసి ఓటిపి చెప్పాలని మెసేజ్ లు పెడతారని, ఎట్టి పరిస్థితుల్లో కూడా లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఇలా చేయడం ద్వారా మీ తల్లిదండ్రులు బ్యాంకులో దాచుకున్న కొద్ది గొప్ప డబ్బులను ఫైబర్ నేరగాళ్లు సులువుగా లూటీ చేస్తారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినిలు మీపైన ఎవరైనా బయటివారు కానీ బంధువులు, మిమ్మల్ని మానసికంగా శారీరకంగా ఇబ్బందులు గురిచేసినట్లు అనిపిస్తే వెంటనే చిల్డ్ ప్రొటెక్షన్ నెంబర్ 1930 లేదా 100కు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఏ ఇంద్రసేనారెడ్డి, చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి, కేజీబీవీ స్పెషలాఫీసర్ కవిత, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయినీలు, పాల్గొన్నారు.

## గోల్తీ రాంబాబు ను పరామర్శించిన జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాలరాజు గూడెం గ్రామానికి చెందిన గోల్తీ రాంబాబు ను జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాంబాబు ఇంటికి వెళ్లిన ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్దనే ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో జడ్పీటిసి పైడితోపాటు ఆయన అభిమాని బొల్లికొండ ప్రభాకర్, రెడ్డి మల్ల నాగయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## మూల మలుపుల వద్ద వాహనదారులు వేగాన్ని నియంత్రించాలి

### - కొత్తగూడెం డిఎస్‌పి ఎస్కే అబ్దుల్ రహమాన్

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- నేషనల్ హైవేపై ఉన్న మూల మలుపుల వద్ద వాహనదారులు తమ వాహనం వేగాన్ని నియంత్రించుకొని వాహనాలను నడపాలని కొత్తగూడెం డిఎస్‌పి ఎస్.కె అబ్దుల్ రహమాన్ సూచించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు జాతీయ రహదారిపై ఉన్న మూల మలుపుల వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఇసుకతో నింపిన డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఈ డ్రమ్ములను గురువారం కొత్తగూడెం డిఎస్‌పి ఎస్కే అబ్దుల్ రహమాన్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఏ ఇంద్రసేనారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ జాతీయ రహదారులపై ఉన్న మూలమలుపుల వద్ద అలాగే యూటర్న్ వద్ద నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటుందని దీనికి మూల కారణం వాహనాలు వేగంగా రావడమేనన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి గొప్ప ఆలోచన చేసి డ్రమ్ములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు సైతం జాతీయ రహదారిపై ఉన్న మూలమలుపుల వద్ద వేగాన్ని పూర్తిగా తగ్గించి వెళ్లాలన్నారు. అలాగే గ్రామాల్లో సైతం వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలన్నారు. గ్రామస్తులు సైతం జాతీయ రహదారిపై నడవకుండా ఫుట్ పాత్ పై నడవాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు వన్ వేలో ఎట్టి పరిస్థితుల్లో కూడా వెళ్ళకూడదన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు.



## వసతి గృహాల, ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

### - డిడికి వినతి పత్రం అందజేసిన పిడిఎస్ యూ



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్‌యూ) ఆధ్వర్యంలో వసతి గృహాల ఆశ్రమం పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ డిడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా కోశాధికారి జె గణేష్ మాట్లాడుతు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల ఇల్లందు గిరిజన బాలుర వసతి గృహన్ని గత రెండు సంవత్సరాల క్రితం ఆశ్రమ హైస్కూల్ గా మార్చిన ఈ వసతి గృహంలో ఎన్నో సమస్యలు తీస్తా వేయడంతో విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంవత్సరాల క్రితం కట్టిన పాత గదుల పై కప్పు రేకులతో ఉన్నాయని, సరిపడ గదులు, భోజనం చేసేందుకు డైనింగ్ హాలు లేదన్నారు. గిరిజన బాలికల పోస్ట్ మెట్రిక్ వసతిగృహం లో మరుగుదొడ్లకు అడ్డుగా నిర్మించిన గోడ కూలిన పట్టించుకోలేదన్నారు. ఈ విషయం గతంలో ఇల్లందుకు వచ్చిన డిడి కి కూడ తెలియజేసినప్పటికి ఫలితం లేదన్నారు. నేటికీ గోడను నిర్మించలేకపోవడంతో దీని మూలాన కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారి మీదికి మరుగుదొడ్లు బహిరంగంగా కనిపిస్తున్నాయని ఈ విషయంలో వసతి గృహ విద్యార్థినిలు ఎవరికి చెప్పుకోలేక పలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. బయటివారు కనిపించకుండా హాస్టల్ ప్రహరీ ఎత్తును పెంచాలన్నారు. పర్మినెంట్ వాచ్మెన్ నియమించాలని తెలిపారు. బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజీలో ఎన్నో ఏళ్లుగా నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, నీటి సమస్య వలన విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను వెంటనే నివారించి విద్యార్థినులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. జిల్లాలోని వసతి గృహాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని, పర్మినెంట్ వంట మనుషులను వాచ్మెన్లను నియమించాలనికోరారు. హాస్టల్ ఆశ్రమ పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను నివారించాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, సిద్ధూ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ట్రాలీ పట్టివేత

### - 35 కింటాళ్ళ బియ్యం స్వాధీనం
### - డీలర్, ట్రాలీ యజమానిపై కేసు నమోదు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని మద్రాస్ తండా, కొండంగులబోడు గ్రామ రహదారి మధ్యలో టీజీ 03 టి ఆర్ 2385 నెంబర్ గల అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో గురువారం తెల్లవారుజామున రేషన్ బియ్యం అక్రమంగా సరఫరా చేస్తున్న వారిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు, సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఆ ట్రాలీ లో 35 క్వింటాల బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. డ్రైవర్ ను గ్రామస్తులు ప్రశ్నించగా ఈ రేషన్ బియ్యం మద్రాస్ తండకు గ్రామానికి చెందిన షాప్ ఏఫ్ పి న్ఓ. 3019004 డీలర్ అయిన మాలోత్ రాజేందర్ షాపు వద్ద లోడ్ చేసినట్లుగా చెప్పారని గ్రామస్తులు వివరించారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ట్రాలీ డ్రైవర్ పెద్ద బోయిన సాయిలు, రేషన్ బియ్యం కొనుగోలు చేసిన చక్రాల నరసింహారావు, రేషన్ బియ్యాన్ని అమ్మిన మాలోత్ రాజేందర్‌ల పై సివిల్ సప్లై డిటి మహేష్ 6ఏ క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం మద్రాస్ తండా రేషన్ షాప్, అశోక్ లేలాండ్ ట్రాలీని సీజ్ చేయడం జరిగిందన్నారు. అంతకు ముందు గ్రామస్థులు ట్రాలీని టేకులపల్లి పోలీసులకు అప్పగించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి



**– తహసిల్దార్ వినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు.**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలని వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎస్సిసిడబ్ల్యూ – ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు తహసిల్దార్ కోట రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సారంగపాణి లు మాట్లాడుతూ సింగరేణి పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మైనింగ్ యాక్ట్ ప్రకారం జీతాలు ఇవ్వడం లేదని,రోడ్లు భవనాలశాఖ జీవో నెంబర్ 22న అమలు చేయడం లేదని అన్నారు.దీనితో వారి బతుకులు అగొమ్య గోచరంగా మారిపోయాయన్నారు. గత సంవత్సరం 18 రోజులు సమ్మె చేస్తే ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని చెప్పి నేడు కాంట్రాక్ట్ కార్మికుల ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చినప్పటికి నేటికీ అది అమలు కావడం లేదని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బొగ్గు బావుల వేలం ప్రక్రియను కూడా రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సిసి డబ్ల్యూ రీజయన్ అధ్యక్షులు మోత్కూరు మల్లికార్జునరావు,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్,జిల్లా నాయకులు డి.మోహన్ రావు,డి.నూనేశ్వర్ రావు, పల్లి సుధాకర్,జగన్,రేసు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది - ఎంపీటీసీ కమటం...

**–ఎంపీటీసీ అధ్యక్షతన ఉపాధ్యాయినీలకు ఘన సన్మానం..**



అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్)– మండలపరిధిలోని మొండికుంట గ్రామ పంచాయితీ ఎంపీపీఎస్ స్కూల్ లో సుదీర్ఘకాలం పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయనీయులకు ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ నేపథ్యంలో నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని దేశ భవిష్యత్తు నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానిక పాఠశాలలో పిల్లలుకు బోధనతో పాటు, క్రమశిక్షణ, పాఠశాల అభివృద్ధికి వినలేని కృషి చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయినీల సేవలను కొనియాడారు.అనంతరం గ్రామ పెద్దలు ఉపాధ్యాయులను శాలువాలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, సెక్రెటరీ ప్రవీణ్ కుమార్,హెచ్ ఎం సుదాకర్, పెద్దలు మస్కు శ్రీనివాసరెడ్డి, సురకంటి ప్రభాకర్ రెడ్డి, పినికేసి సుధాకర్ రెడ్డి, పులసని రామిరెడ్డి, బండారు రవీందర్ రెడ్డి,కంధాల ఈశ్వర్, ఏఎన్ఎంలు, అంగన్వాడిలు, ఆశ వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర వసతి గృహమును సందర్శించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – మండలకేంద్రంలోని సమితి సింగారం గ్రామ పంచాయితీ పరిధిలో గల గిరిజన బాలుర వసతి గృహమును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం సందర్శించారు.ఈ క్రమంలో గిరిజన విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చక్కగా చదువుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాలకు పహారిగోడ, నిర్మాణం చేయించాలని ఉపాధ్యాయులు కోరగా ఎంతమేరకు నిధులు అవసరం అవుతాయో వివరాలు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడికి టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) ఖండన

ఖమ్మం ,సూర్య (మేజర్న్యూస్) –హైదరాబాద్లో జర్నలిస్టులపై జరిగిన దాడిని టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు, చిర్రా రవి, షఫీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో డిఎస్సి అభ్యర్థులు చేస్తున్న ఆందోళనను విధి నిర్వహణలో భాగంగా కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడి చేయడం అప్రజాస్వామికమైనదన్నారు.తాము అధికారంలోకి వస్తే జర్నలిస్టుల ఎడల ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరిస్తామని పేర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు సమాధానం చెప్పాలని ఉమ్మడి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు.జర్నలిస్టులు తమతమ సంస్థలపై దాడి జరిగినప్పుడు మాత్రమే ఎవరికి వారు రోడ్డు మీదకు వస్తున్నారని అలా కాకుండా ఇలాంటి పాశవిక దాడులను ఐక్యంగా ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు.

## సీఏలో ప్రథమ స్థాయి ఉత్తీర్ణత సాధించిన నలంద విద్యార్థిని దివ్యా రెడ్డి

**– అభినందించిన కళాశాల యాజమాన్యం..**

**–శుభాకాంక్షలు తెలిపిన సిఏ అకాడమీ పెద్దలు**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెంకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి కుమార్తె దివ్యా రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో సీఏలో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. దివ్య రెడ్డి సూర్యోదయ స్కూల్లో పదవ తరగతిలో 9.0 జిపిఏ, ఇంటర్ ఎంఈసి.లో నలందాలో కాలేజీ ఫస్ట్ తోపాటు స్టేట్ స్థాయిలో 9వ, ర్యాంకు సాధించటం జరిగింది. ఆ తర్వాత సిఏ చదువును ఎంచుకొని సీఏతో పాటు బీకాం, ఎంబీఏ, ఐపిసిసి, తోపాటు నేడు ప్రకటించిన ఆల్ ఇండియా స్థాయి సిఏ ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణత పొందడం జరిగింది. దీనితో కొత్తగూడెం నలంద వివేకవర్ధని కళాశాల చైర్మన్ ఎంవి చౌదరి, కాలేజీ లెక్చరర్స్ సి .ఏ సాధించిన దివ్య రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందించారు. హైదరాబాదు నుండి సీఏ అకాడమీ పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్య రెడ్డి మాట్లాడుతూ సిఏ సాధించడానికి నలంద కళాశాల యాజమాన్యం పూర్వ లెక్చరర్స్, సిఏ ఎక్స్ పర్ట్స్ ఇచ్చిన సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతగానో ఉందని తెలిపారు. తన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. భవిష్యత్తులో సిఏగా స్థిరపడి కామర్స్ రంగంలో తన సేవలు అందిస్తానని తెలిపారు .

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముస్లింలకు దక్కని కార్పోరేషన్ చైర్మన్ పదవి

**– మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా**



పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 10వ తేదీన సోమవారం ప్రకటించిన 35 చైర్మన్ పోస్టులలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లింలకు స్థానం దక్కలేదని భద్రాద్రి కొత్తగూడెం మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో వాపోయారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు 2 పార్లమెంటు నియోజకవర్గాలలో ముస్లింలు కాంగ్రెస్ పార్టీ గెలవాలని ఏకపక్షంగా ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం జరిగిందన్నారు. కానీ, దురదృష్టవశాత్తు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక ముస్లిం ఎమ్మెల్యే గాని, ఒక ముస్లిం పార్లమెంటు సభ్యుడు గాని, ఒక ముస్లిం ఎమ్మెల్సీ గాని నేటి వరకు లేరన్నారు. కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లాలో ఒక కార్పోరేషన్ పదవి ఏర్పాటు చేసినట్లయితే ఆ కార్పోరేషన్ చైర్మన్ ద్వారా సంబంధిత మంత్రులకు ముస్లిం సమస్యలు పంపించే అవకాశం ఉండేదన్నారు. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఉమ్మడి జిల్లాలో ముస్లిం వర్గానికి ఒక కార్పోరేషన్ చైర్మన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కొనసాగుతున్న అంగన్ వాడీ టీచర్ల శిక్షణ తరగతులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రెండో రోజు అంగన్వాడీ టీచర్ల ఈసీసీ శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సిహెచ్ నిర్మల జ్యోతి పాల్గొని కొత్త ఫ్రీ స్కూల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు శిక్షణలో తీసుకున్న ప్రతి విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మెదడు అభివృద్ధి ప్రక్రియ, పూర్వ బాల్య ఆరంభం, పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత, అభ్యాసాలు, అభ్యాసన మూలాలు, తరగతి నిర్వహణ, పిల్లల అభివృద్ధి పరిశీలన, ఏ ఏ నెలలో నిర్వహించవలసిన సిలబస్, పలు అంశాలపై శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నాగమణి, గంగాజలం, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

### వనమహోత్సవ కార్యాక్రమంలో పాల్గొన్న ఎంపీపీ

అశ్వాపురం, సూర్య(మేజర్న్యూస్)–రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని అశ్వాపురం ఎంపీడీఓ వరప్రసాద్ ఆధ్వర్యంలో సీతారామపురం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ముత్తినేని సుజాత ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాసరావు, ఎన్ఆర్ఈజిఎస్ ఏఈ విజయలక్ష్మి, పంచాయితీ సెక్రటరీ వేణుప్రియ, పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ ఉపసర్పంచ్ కందుల వెంకన్న, వలబోజు మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న పి.వికి విముక్తి ... లేదా?

**దశాబ్ద కాలంగా ముసుగు తీయని పి.వి నరసింహారావు విగ్రహం**

**పి.వి విగ్రహానికి ముసుకు తొలగించాలని ప్రజల విజ్ఞప్తి**





**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** పి.వి అంటే తెలియని తెలుగోడు, భారతీయుడు ఉండరు..... ప్రస్తుతం ఆయన మరణాంతరం భారత ప్రభుత్వం భారతరత్న ఇచ్చిన మాట కూడా తెలిసిందే. భారతరత్న మన మాజీ ప్రధాని ఆర్థిక సంస్కరణ ఆధ్యుడు బహుభాషా కోవిదుడు అయిన టీవీకి ప్రతి సంవత్సరం జూన్ 28న ఆయన జన్మదిన వేడుకలను ప్రతి భారతీయుడు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. అలాంటి పి.వి కి మధిరలో నిరాదరణ ఎందుకు అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. పాములపర్తి వెంకట నరసింహారావు( పి.వి ) మన మాజీ ప్రధాని మాత్రమే కాదు.... ఆయన జీవితంలో ప్రతి పేజీ నేటి తరానికి ఒక పాఠం... ఆయనలో ఎన్నో కోణాలు ఎన్నో పార్శ్వాలు..... ఎందుకంటే ఒకటి కాదు రెండు కాదు 17 భాషలలో అనర్గళంగా మాట్లాడగలిగిన వ్యక్తి పి.వి, ఎంత కృషి చేస్తే ఇలాంటివి సాధ్యమవుతుంది..... ఒక వ్యక్తి ఇలా.... ఎదగడం సాధ్యమా అన్న.... అనుమానాలకు పి.వి. మాట చెబితే అది తొలగిపోతుంది. ఎక్కడో మారుమూల గ్రామములో జన్మించి దేశాన్ని ఏలడం.... అది దక్షిణాది రాష్ట్రానికి చెందిన ఒక నేత దేశ రాజకీయాలను శాసించడం మామూలు మాట కాదు ఆశామాషిక కాదు.అలాంటి భారతరత్న పివికి మధిరలో ఆదరణ లేదంటే కారణం ఎవరు.....? అన్న ప్రశ్న ప్రజలలో చక్కర్లు కొడుతుంది.

ప్రధానిగా పి.వి పదవీకాలంలో ప్రపంచ మార్కెట్లో భారత్ కు ద్వారాలు తెరిచింది ఇది ఆర్థిక అభివృద్ధి కొత్త శకాన్ని ప్రోత్సహించింది. భారత విదేశాంగ విధానాన్ని, భాష, విద్యా రంగాలకు ఆయన అందించిన సహకారం క్లిష్టమైన పరివర్తన ద్వారా నడిపించడమే కాకుండా సాంస్కృతిక మేధో వారసత్వాన్ని సుసంపన్నం చేసిన నాయకుడిని ముసుగులో ఉంచితే మనం మన తర్వాత తరాలకి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నాం..,. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు... తీవ్ర సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను పట్టాలు ఎక్కించిన పి.వి ఆర్థిక సంస్కరణలే ప్రస్తుత దేశాన్ని సుస్థిరం చేశాయనిటంలో ఎలాంటి సందేహం లేదు.... పండితుడు, రాజనీతిజ్ఞుడు అయిన పి.వి దేశానికి వివిధ హొదాల్లో విస్తృత సేవలు అందించారు. అలాంటి మన భారతరత్నకు దశాబ్ద కాలంగా మధిర నడి ఒడ్డులో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్మింపజేసిన ఆయన విగ్రహానికి ఇంతవరకు ముసుకు తొలగించకపోవడం..... స్థానిక నాయకులు పెద్దలు ఒకసారి ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మం ప్రారంభించిన ఏఈ స్వాతి



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని గల రైతుల అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫర్మంను ఏఈ స్వాతి గురువారం ప్రారంభించారు. విద్యుత్ వినియోగం పెరిగటంతో రైతులు గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారన్న ఉద్దేశ్యం తో ట్రాన్స్ఫర్మర్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బోరు బావులద్వారా వ్యవసాయం సాగుచేసుకొనే రైతులకు విద్యుత్ సదుపాయం కల్పించుటలో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి.రమేష్, తాజా మాజీ సర్పంచ్ సూరంపల్లి.రామారావు, సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరి.రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శితండు. సోమయ్య, ఎల్ ఐ మల్లిఖార్జున్, రామారావు, గుత్తా.రామారావు, బొడ్డు. వెంకటేశ్వర్లు, సతీష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

# ప్రమాణాస్వీకారం కార్యక్రమంకు తరలిన శ్రేణులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా గురువారం రాజదానిలో తన చాంబర్ లో జరిగిన ప్రమాణాస్వీకారం కార్యక్రమం కు నేలకొండపల్లి మండలం నుంచి భారీగా తరలివెళ్లారు.ఆయన ను కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, ఎంపీటీసీలు దోసపాటి కల్పన, రేగూరి వాసవి, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, బోయిన వేణు.రేగూరి హనుమంతరావు,దోసపాటి శేఖర్,ప్రశాంత్,పగిడికత్తుల సుదర్శన్,జర్నలిస్టు సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, ఎస్.నరసింహారావు, గంజికుంట్ల వెంకన్న. మల్లేబోయిన ఉపేందర్, వడ్లముడి వెంకటేశ్వర్లు,యం.నాగరాజు,ఉపేందర్.తాతా హనుమంతరావు, అరుణ్,కోటయ్య,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలను ఆర్థికంగా శక్తి మంతులుగా చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశ్యం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ఏపీఎం, సిఏ, మహిళా సమైక్య సంఘాల బాధ్యులతో మహిళా శక్తి పథక అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని ఆయన అన్నారు. జిల్లా, మండల మహిళా సమాఖ్యలు వారు స్వంతంగా నిర్వహించ గలిగే యూనిట్లు ఎంచుకోవాలన్నారు. ఆయా యూనిట్ల నిర్వహణపై అనుభవం ఉంటే లాభసాటి అవుతుందన్నారు. మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని అయిపోయినందున, ఖాళీగా ఉండగా, ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ఆర్డర్లు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్, నాటుకోళ్ల పెంపకం, పాడి గేదెలు, టెంట్ హౌజ్ తదితర యూనిట్లపై చర్చ చేశారు. ప్రతి మండలంలో ఎంపిడిఓ, ఏపీఎం, మండల సమైక్యలు సమావేశాలు ఏర్పాటు చేసుకొని మండల మహిళా శక్తి ప్లానింగ్ సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సింగరేణి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, పెనుబల్లి మండల సమైక్య కోశాధికారి రాధిక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# తండాలో సురక్షిత వాటర్ ప్లాంట్ ప్రారంభానికి సిద్దం

**తోటకూరి పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు..**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 11) మండలంలోని గేట్ కారేపల్లి చెందిన తోటకూరి పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా సురక్షిత మంచినీటి అందించటంలో భాగంగా దుబ్బతండా గ్రామ పంచాయతీలో నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం అయినట్లు తోటకూరి పౌండేషన్ చైర్మన్ తోటకూరి పిచ్చయ్య తెలిపారు. ఏజన్సీ ప్రజలు కలుషిత నీరు త్రాగి ఆనారోగ్య పాలవుతున్న దృష్ట్యా గ్రామాల్లోని ప్రజలు సురక్షిత మంచినీటి అందించాలనే ధ్యేయంతో ఫౌండేషన్ వ్యయప్రయాసలతో వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇప్పటికి కారేపల్లి మండలంలో కారేపల్లి, రేగులగూడెం,గేటుకారేపల్లి, గంగారంతండాలలో ఏర్పాటు చేయటం జరిగిందని దుబ్బతండా వాటర్ ప్లాంట్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పౌండేషన్ సభ్యురాలు తోటకూరి సత్యకుమారి,గ్రామస్తులు ఆంగోత్ మత్రు, భూక్యా కోటేశ్వరరావు, శ్రీరాములు,గుగులోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు దయాకర్ రెడ్డి పరామర్శ





**ఖమ్మం, సూర్య బ్యూరో :** మండలంలోని న్యూ లక్ష్మీ పురంలో ఉరవకొండ రాజా బావ కొరెపాటి శివ, పెద్ద మండవ గ్రామంలో కోడె నాగేశ్వరరావు తల్లి భద్రమ్మల పెద్దకర్మలకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం హాజరయ్యారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవరపల్లి అనంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జూలకంటి సంజీవరెడ్డి, మందడపు చిన్నబాబు, ఉమారావు, సామినేని నాగేశ్వరరావు, కొమ్ము ఉపేందర్, వెంకటరెడ్డి, బసవయ్య, ఎస్ డీ.రఫీ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పోటీలలో జిల్లా ప్రథమ స్థానం సాధించిన- హాసిని



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా విద్యాశాఖ మరియు నేషనల్ గ్రీన్ కార్ప్స్ వారు నిర్వహించిన భూమి పునరుద్ధరణఅనే అంశంపై జరిగిన కవితా రచన పోటీలలో ఎరుపాలెం మండలం మీనవోలుశ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని ఎర్రంశెట్టి హాసిని ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించిందని పాఠశాల కరస్పాండెంట్‌బి సూర్యనారాయణ, డైరెక్టర్ బి వెంకటేశ్వరరావుతెలి పారు.జిల్లాస్థాయిలో ఖమ్మంలో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థిని హాసిని పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి పేరు తెచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేశారు.జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థిని ఖమ్మం జిల్లా డీఈవో ఏటూరి సోమశేఖర్ శర్మ,ఎన్.జి.సి కాంపిటీషన్స్ కన్వీనర్ జగదీష్,మధిర మరియు ఎర్రుపాలెం మండలాల విద్యాశాఖఅధికారి ఎం.ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీ భాస్కర స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ హాసినిని అభినందించి విద్యార్థులంతా కూడా హాసినిని ఆదర్శంగా తీసుకొని వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.కాటయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# "గొడుగు"లువితరణ




**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో గురువారం వైరాలో వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతలపూడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంతోమంది వీధి వ్యాపారులకు ఎండ నుండి రక్షించుకునేందుకు గొడుగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్ ,కొల్లా రాంబాబు, కట్ల సురేష్, కాటేపల్లి రామకృష్ణ ,తాడికొండ రాము,చెరుకూరి శ్రీనివాస్ రావు,దావులురి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలుపరిష్కరించాలి

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**వైరా.సూర్యమేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారము. అనగా తేది 11.07.2024 న ఉదయం గం. 10.30 ని.లకు వైరా మండల శాఖ పక్షాన విశ్రాంత ఉద్యోగులు తహశీల్దారు కార్యాలయానికి హాజరై, తెలంగాణ రాష్ట్రంలోని విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని .. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యాన్ని అందించాలని, అదేవిధంగా పెండింగులో ఉన్న నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలని పిఆర్సీ నుంచి రిపోర్టు తెప్పించుకొని ఉత్తర్వులు ఇప్పించాలని నినదిస్తూ, వినతిపత్రాన్ని మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పంపించవలసినది కోరుతూ వైరా మండల తహశీల్ధార్.కివినతిపత్రం సమర్పించనైనది. ఈ కార్యక్రమంలో వైరా మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పైడిపల్లిసత్యనారాయణ.అధ్యక్షతనజరిగినది. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి టీవి. కృష్ణయ్య సూరి.యన్.పెంటయ్య షేక్. వలీజాన్. యం. వాసుదాసు.చల్లా.కృష్ణారావు.వై. అరుణ. జీ. సుబ్బయ్య. యస్. పిచ్చిరెడ్డి. బీ. పంతులు కే.పురుషోత్తంరావు.కే. నాగేశ్వరరావు.బి.వెంకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో సింగరేణి మండల వాసులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 11)తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి(శ్రీవారి) సేవలో కారేపల్లి మండల వాసులు పాల్గంటున్నారు. ప్రముఖ పాత్రికేయుడు పగడాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 15 మంది స్వామివారి సేవ బఅందంగా ఏర్పడి తిరుమల తిరుపతి బయలుదేరి వెళ్లి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గన్నారు. సుమారు వారం రోజులు పాటు పాల్గన్న ఈ సేవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ప్రధాన దేవాలయంలో సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్టు సేవా కమిటీ బఅంద సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.వారం రోజులపాటు తిరుమల కొండపై ఉండి శ్రీవారికి సేవ చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ సేవా కార్యక్రమంలో సేవ కమిటీ సభ్యులు కొలిశెట్టి శ్రీనివాసరావు,వీరపనేని చెన్నయ్య,నున్న నరసింహారావు,నూకల సతీష్,పాయం కఅష్ణమూర్తి, భూక్య ప్రసాద్,జోగ ప్రదీప్, విజయనిర్మల,రమ,వసంత, లక్ష్మీ ప్రసన్న,జన్నలగడ్డ లత, నాగుల రమాదేవి, కొండ వినోదలు పాల్గొన్నారు.

# పూర్వ వీఆర్వోల సమస్యలపై మాళోత్ రాందాస్ నాయక్‌కి మెమోరండం అందజేత

**వీఆర్వోల హక్కుల సాధనకుమూడంచెల కార్యాచరణ**

**మాతృసంస్థలోనే వీఆర్వోలను కొనసాగించాలి.**

**పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి**

**తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు**

**వైరా.సూర్యమేజర్ న్యూస్:** రాష్ట్రంలోని వీఆర్వోల సమస్యల సాధనకు తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలలో భాగంగా మొత్తం మూడంచెల కార్యాచరణతో ప్రత్యేక ప్రణాళికతో మందుకెళు తున్నామని గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని అందరూ కలెక్టర్లను కలిసి మెమొరాండాలు సమర్పించి పూర్వ వీఆర్వోలను రెవిన్యూ శాఖలకు తిరిగి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. రెండవ దశ:లో మంత్రులతో సహా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 మంది శాసనసభ్యులకు వినతిపత్రాలు సమర్పిస్తున్నామని తెలిపారు. వీఆర్వోలును తిరిగి రెవెన్యూ శాఖలో తీసుకుని సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రికి సిఫారస్ చేయవలసిందిగా విజ్ఞాపన పత్రాలు అందిస్తున్నామన్నారు. ఇక కీలకమైన మూడవ దశలో మొత్తం 5000 మంది వీఆర్వోలతో రాష్ట్ర వ్యాప్త మహాసభ నిర్వహించుటం కోసం మూడంచెల ప్రణాళిక రూపొందించామన్నారు. ఇప్పటికే మొదటి రెండు దశలు పూర్తిచేసుకున్నామనీ, రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు, కలెక్టర్లకు మా బాధలు వివరించుకున్నామని రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు పేర్కొన్నారు. ప్రధానంగా వీఆర్వోలను రెవెన్యూ శాఖ నుంచి "వేర్వేరు శాఖల్లోకి బదిలీ చేయబడిన పూర్వ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం విశేషంగా కృషి చేస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1998 సంవత్సరం నుండి రెవెన్యూ శాఖలో వేర్వేరు పేర్లతో వీఆర్వోలుగా పనిచేస్తూ, ప్రతీ సందర్భంలో ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన మమ్మల్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం "తెలంగాణ వీఆర్వో వ్యవస్థ రద్దు చట్టం 2020 ద్వారా ఏపకక్షంగా రద్దు చేసి ఆర్థిక శాక జీఓ ఎంఎస్ 121(23 జూల్కె 2022) ద్వారా రీడెప్లాయిమెంట్ పేరుతో 1ఆగస్టు 2022 న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5,576 మంది వీఆర్వోలను లాటరీ ద్వారా ఏకపక్షంగా, బలవంతంగా బదిలీ చేయడంతో వీఆర్వోలు తమ ఉనికిని కోల్పోయారని రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా సర్వీస్ మ్యాటర్ సంబంధ సమస్యలు, ఉద్యోగ హక్కుల ఉల్లంఘునలు ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రభుత్వానికి వెలుపల "సొసైటీలు (మైనారిటీ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూళ్ళు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మహాత్మా జ్యోతిబా పూలే విద్యా సంస్థలు) మైనారిటీ కార్పొరేషన్లుబీ స్వయంప్రతిపత్తి సంస్థలు (జిల్లా గ్రంథాలయాలు) షుగర్ కేన్ కమిషన్లు, సివిల్ సప్లయిస్ కార్పొరేషను"లో నియమించారు. దీంతో సొసైటీలు, కార్పొరేషన్లలో ప్రభుత్వ బడ్జెటు లభ్యత మూడు నెలలకోసారి వేతనాలు మంజూరు చేస్తున్నారనీ, దీని వల్ల వీఆర్వోల పిల్లల విద్య, వైద్య ఖర్చులతో పాటు నెలవారీ కుటుంబ నిర్వహణ ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వోల వేతనం నుంచి జీపీఎఫ్, సీపీఎస్, టీఎస్ జీఎల్ఐ చందా చెల్లింపులు నిలిచిపోయాయని గుర్తుచేశారు. కొన్ని చోట్ల వీఆర్వోల వేతనాల నుంచి చందా చెల్లింపులు మినహాయిస్తున్నా.. వాటి జమ వివరాలు తెలియడం లేదన్నారు. దీంతో వీఆర్వోల పదవీ విరమణ అనంతర సామాజిక భద్రత ప్రమాదంలో పడిరదని గరికె ఉపేంద్రరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన 5శాతం ఐఆర్ పెంపుదలకు వీఆర్వోలు అర్హులు కావడం లేదని పేర్కొన్నారు. ఆరోగ్యం, పిల్లల చదువుల విషయమై ప్రభుత్వ రాయితీలు పొందే హక్కు కోల్పోయామనీ, మా కుటుంబాలకు కారుణ్య నియామకాల వెసులుబాటు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వోలు 010 పద్దు ఐఎఫ్ ఎంఐఎస్ ద్వారా జీతాలను పొందడం లేదని అన్నారు. పాత డీఏ, పీఆర్సీ, ఇతర బకాయిలు రావడం లేదన్నారు. పూర్వ వీఆర్వో ల పాత సీనియారిటీని రీడెప్లాయ్ చేయబడిన కొత్త శాఖల్లో తిరస్కరిస్తున్నారని అన్నారు.రెవెన్యూ శాఖలో వీఆర్వోలను మిగులు సిబ్బందిగా నిర్ధారించి "రీడెప్లాయిమెంట్" విధానంలో బదిలీ చేయడంతో పలు శాఖలలో మా హెూదాలను, బాధ్యతల నిర్వహణని యథేచ్ఛగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి "రీడెప్లాయిమెంట్" అనే పదం వల్ల మా హక్కులన్నీ హరించబడుతున్నాయని ఆయన అన్నారు. "వీఆర్వో వ్యవస్థ రద్దు చట్టం, 2020" ప్రకారం వీఆర్వోలను జూనియర్ అసిస్టెంట్ తత్సమాన పోస్టుల్లో నియమించాల్సి ఉండగా, కొన్ని ప్రభుత్వ శాఖలలో శాంక్షన్లు పోస్టులు లేక జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన "తోటమాలి/వార్డ్ ఆఫీసర్/ రికార్డ్ అసిస్టెంట్ /స్టోర్ కీపర్/కంప్యూటర్ ఆపరేటర్/హాస్టల్ వర్కర్/ల్కెబ్రేరియన్/డ్రైవర్లు / వంట మనిషి/కామటి / స్వీపర్" వంటి పోస్టుల్లో నియమించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాక్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు,షేక్ సైదులు,షేక్ బాషా సాహెబ్,జి.అశోక్, పి.నర్సింహారవు.షేక్.లాల్ మియా,పి.నాగేశ్వరావు, బాలమురళి.వెంకటేశ్వర్లు, అనిత, శ్రీలక్ష్మి, పద్మ, రవికుమార్, అనిల్,భూపతి,తదితరులు పాల్గొన్నారు.



# వయో భారంతో పాటు ఆర్థిక భారం

### నగదు రహిత వైద్య చికిత్స అమలు చేయాలి

### పెన్షనర్స్ ఉద్యోగుల సంఘం పెనుబల్లి శాఖ విన్నపం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు నగదు రహిత వైద్య చికిత్స కు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పథకం సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫెంక్షనర్ల సంఘం సభ్యులు పెనుబల్లి తహసీల్దార్ గంటా ప్రతాప్ ద్వారా సిఎం రేవంతరెడ్డి కి అభ్యర్థన పత్రం అందించారు. వైద్య చికిత్స కు వయో భారంతో పాటు ఆర్థక సమస్య భారంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగుల వలే ఫెంక్షనర్స్ కి హెల్త్ స్కీమ్ పథకం అమలు చేయాలి. వయస్సు పైబడి అనేక అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్సకు పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించడం భారమై ఇబ్బందులకు గురౌతున్నారు. మొదటి పే రీజనల్ సిఫారసులకు అనుగుణంగా ఫెంక్షనర్స్ ఉద్యోగ సంఘలన్ని తమ మూల వేతనం నుండి



నగదు రహిత వైద్య చికిత్స కు ఒక శాతం మినహాయించుటకు అంగీకరించారు. ఫెన్షనర్స్ కు రావలసిన డి.ఏ నాలుగు వాయిదాలు విడుదల చేసి ఏక మొత్తంలో బకాయిలు చెల్లించాలని, నగదు రహిత వైద్య చికిత్సను ఫెంక్షనర్స్ కు ముఖ్యమైన సమస్యగా పరిగణించి ఈ హెచ్ఎం పథకం ద్వారా అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి, రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం గ్రామాల్లో సుమారు 40 ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలని ఆయన అన్నారు. భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టాలని, స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలం అంత కలియ తిరుగుతూ, కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు పాల్గొన్నారు.





## ఎస్.బి.ఐ.టి.కు అటానమస్



స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలకు జె.యన్.టి.యు. అనుమతితో ప్రతిష్టాత్మక అటానమస్ స్టేటస్ ను గురువారం భారత ప్రభుత్వయూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్(యు.జి.సి) ప్రకటించటం పట్ల కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హర్షం వ్యక్తం చేసారు. ఈ అటాన్ మస్ స్టేటస్ రానున్న 10 సంవత్సరాలు అనగా 2024-2025 నుండి 2033-2034 వరకు వర్తిస్తుందని ఆయన తెలియచేశారు. అటానమస్, న్యాక్ %ూ%ం రావడం ఒక మైలురాయి వంటిదని తెలిపారు. కేవలం హైదరాబాదు పరిసర ప్రాంతాలలోని కళాశాలలకు మాత్రమే దక్కిన ఈ హోదా ఇప్పుడు ఖమ్మం నగరంలో కేవలం తమ కళాశాలకు మాత్రమే దక్కడం గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు. ఈ స్వయం ప్రతిపత్తి వలన విద్యార్థులు దూర ప్రదేశాలకు వెళ్ళి వ్యయ ప్రయాసలు పడకుండా ఖమ్మంలోనే అత్యాధునిక ప్రమాణాలతో విద్యను అభ్యసించటానికి వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు. అటాన్ మస్ స్టేటస్ వలన సిలబస్ ను రూపొందించటానికి, ఎకడమిక్ షెడ్యూల్స్, ఎవాల్యూయోషన్ మరియు రీసెర్చ్ తదితర ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. అటానమస్ మరియు న్యాక్ 'ఎ' గ్రేడ్ ఉన్న కళాశాలకు హెచ్.సి.యల్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి బహుళజాతి కంపెనీలు ప్లేస్మెంట్స్ కొరకు రావటం జరుగుతుందని, విదేశీ విద్య కోసం వెళ్ళే విద్యార్థులకు విదేశీ యూనివర్శిటిల్లో ప్రవేశాలకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. నిరంతర పర్యవేక్షణ, అత్యాధునిక ల్యాబ్స్, లైబ్రరీ మరియు అర్హత కలిగిన అధ్యాపక బృంధం ను నియమించటంలో రాజీ పడలేదని, ప్రపంచ పోకడలకు అనుగుణంగా కళాశాలను తగిన విధంగా తీర్చి దిద్దడం వల్లనే తమకు ఇది సాధ్యమైందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులకు, విభాగఅధిపతులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా॥ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యన్. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



## జీ -తెలుగు న్యూస్ రిపోర్టర్, వీడియో గ్రాఫర్లపై పోలీసుల దాడికి ఖండన

*ఖమ్మం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తన నిరసన తెలిపిన జర్నలిస్టులు*

*జర్నలిస్టులపై దాడి చేసిన సిఐని సస్పెండ్ చేయాలని డిమాండ్*

*పోలీస్ కమీషనర్ సునీల్ దత్ కు వినతి పత్రం అందించిన జర్నలిస్టులు*





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** హైద్రాబాద్ ఓయూలో జీ తెలుగు న్యూస్ రిపోర్టర్, వీడియో జర్నలిస్టులపై పోలీసుల దాడిని నిరసిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. ఈక్రమంలో జిల్లా కేంద్రం జెడ్పీహాల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేసారు. సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు. జర్నలిస్టులపై పోలీసుల దాడులు నశించాలని నినాదాలు చేసారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటని ఆయా సంఘాల నాయకులు తప్పుపట్టారు. జీ తెలుగు న్యూస్ జర్నలిస్టులపై దాడి చేసిన సి.ఐ.ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అని ఓ పక్క పాలకులు చెబుతుంటే పోలీసుల వైఖరి అందుకు విరుద్ధంగా ఉందని ఇలాంటి చర్యల పట్ల పాలకులు కూడా స్పందించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ కు వినతి పత్రం అందించారు. దాడి ఘటనపై సిపి జర్నలిస్టులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షకార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు.. రాష్ట్ర నాయకులు వెంకట్రావ్, ఖదీర్, జిల్లా కమిటీ సభ్యులు సాగర్, నాగేందర్ రెడ్డి, మురళి, మహేందర్, శ్రీధర్, రవికిరణ్, మొయినుద్దీన్, కే.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, నాయకులు భాస్కర్, ఉపేందర్, శ్రీధర్ శర్మ,ఎం. ఉపేందర్, రమేష్, జగదీష్, జానీ, శ్రీను, వీడియో గ్రాఫర్లు గణేష్, వినయ్, శరత్, హరి, శంకర్, నరేష్, సుధాకర్, శ్రీను, సతీష్, ఉపేందర్, కోండల్, ఫోటో గ్రాఫర్ మహేష్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చొరవతో త్వరలో చెక్ డ్యాంల నిర్మాణం



### రెవెన్యూ మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

### తీర్థాల, కట్టు కాచారం, సదాశివపురం వద్ద స్థలాల పరిశీలన

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్ :** రైతులకు వేసవిలో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, భూగర్భ జలాల నిల్వలు పెరిగేలా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెక్ డ్యాముల నిర్మాణాలు త్వరలోనే చేపట్టబోతున్నారని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల దేవస్థానం వద్ద మున్నేరు కాలువను పరిశీలించారు. ఆలయ అవసరాలు, స్థానిక రైతులకు



ఉపయోగపడేలా ఇక్కడ మినీ చెక్ డ్యాం నిర్మాణం అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. అనంతరం నేలకొండపల్లి మండలంలోని కట్టు కాచారం పైనంపల్లి ఏరు, సదాశివపురం గ్రామాల్లోని వాగులను స్థానిక నాయకులతో కలిసి దయాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ నిర్మాణాలతో రైతుల సాగు విస్తీర్ణం పెరుగుతుందని స్థానిక కర్షకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి రైతులెవరికీ ఇబ్బంది రాకుండా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో.. ఐబీ ఈఈ వెంకటేశ్వరరావు, డీఈ లు మన్మధరావు, తాళ్ళూరి నరేష్, రమేష్ రెడ్డి ,కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, బోడా వెంకన్న, నేలకొండపల్లి మండల నాయకులు కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, కొర్లకుంట నాగేశ్వరరావు, చందూ నాయక్, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, ఏటుకూరి చిన్న పుల్లయ్య, బోయపాటి నారాయణ, బోయపాని రాంబాబు, వీరబాబు, చిత్తూరి అచ్చయ్య, తీగ రమణయ్య, సైదులు, భూక్యా పీరు, రుషికేషి, మేళ్లచెరువు నాగేశ్వరరావు, సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల ప్రమాణ స్వీకారం

### పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన

### ఎంపీటీసీలు రేగూరి వాసవి దోసపాటి కల్పన దంపతులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా తన ఛాంబర్ లో హైదరాబాదులో గురువారం జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమం కు నేలకొండపల్లి మండల కేంద్రం నుండి కొరట్లగూడెం రేగూరి వాసవి - హనుమంతరావు దంపతులు,నేలకొండపల్లి ఎంపీటీసీ దోసపాటి కల్పన చంద్రశేఖర్ దంపతులు ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొని రాయలకు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీలో పదవుల కంటే... విలువలు ముఖ్యమని ఎరిగి పార్టీ కోసం శ్రమించిన రాయల నాగేశ్వరరావు సేవలను అధిష్టానం గుర్తించి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కొరకు వారు చేసిన సేవలను అధిష్టానం గుర్తించి పదవిని అందించారని చెప్పారు. చైర్మన్గా వారు రాణిస్తూ అనేకమందికి ఆదర్శంగా ఉండాలని కోరుకున్నారు.

## 28 అడుగుల్లోనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి



– ముక్తకంఠంతో తేల్చి చెబుతున్న గ్రామస్తులు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు రోడ్డులోని లంకల వాగు వరకు, అలాగే బొడ్రాయి నుంచి కరెంట్ ఆఫీస్ వరకు చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు 28 అడుగుల్లోనే చేపట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. గురువారం ఆర్ అండ్ బి అధికారులు నిర్వహిస్తున్న సర్వేను గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపడితే మా ఇండ్లు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే పెద్దమనసు చేసుకొని తమ బాధను ఆలకించాలని గ్రామస్తులు వేడుకున్నారు. అలాగే డ్రైనేజీ నిర్మాణం ముందుగా చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచే ప్రారంభించాలని కూడా కోరారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను మేము వ్యతిరేకించడం లేదన్నారు. డ్రైనేజీ నిర్మాణం ఎవరికి ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు.

# పట్టణంలో ఎమ్మెల్యే కోరం సుడిగాలి పర్యటన

– ఎస్సీ, బంజారా భవన్, మల్టీయుటీ సెంటర్ల పరిశీలన

– పెండింగ్ పనులు త్వరగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు



ఇల్లందు, సూర్య(మేజర్న్యూస్)–ఇల్లందు మున్సిపాలిటీ లో శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం నాడు సుడిగాలి పర్యటన జరిపారు. ఈసందర్భంగా స్థానిక మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కోరం కనకయ్య పరిశీలించారు. ఎస్సీ భవన్, మల్టీ యుటిలిటీ సెంటర్, గిరిజన భవన్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఆర్ అండ్ ఆర్ కాలనీ పార్క్ నిర్మాణ పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణం విషయంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా త్వరగ తిన పనులు పూర్తి చేయాలని తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట ఉన్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు అభివృద్ధి పనులు శరవేగంగా జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. తరగతిన పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, నాణ్యత ప్రమాణాలను పాటించి ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డుల కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధిక జనాభా అభివృద్ధికి ఆటంకం.



టేకులపల్లి (సూర్య మేజర్)– అభివృద్ధికి అధిక జనాభా ఆటంకమని, కుటుంబ నియంత్రణ పద్ధతుల ద్వారా జనాభా పెరుగుదల అరికట్టవచ్చని కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోకాళ్ళ వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. గురువారం ప్రపంచ జనాభా దినత్సోవం పురస్కరించుకుని, టేకులపల్లి కస్తూర్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనాభా పెరుగుదల వల్ల కలిగే అనర్థాలు, నియంత్రణకు పాటిం చాల్సిన పద్ధతులు తెలియజేస్తూ ఆరోగ్య సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శన చేశామన్నారు.కుటుంబ నియంత్రణ ద్వారా జనాభా పెరుగుదల అరికట్టే విధానాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ మెరుగు. శ్రీనివాస్, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ సంతు, హౌస్ సర్జన్ డాక్టర్ భూపతి రెడ్డి, మెడికల్ సోషల్ వర్కర్లు దేవకి, దేవి, భద్రమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీబాయి, కృష్ణవేణి, ఆమని, మెడికోస్ రెడ్డి, హిమాని ఫౌజుదార్, రవి, త్రయాన్ని తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు





– సాధారణ ఎన్నికల్ల తలపించిన స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు

– విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లత

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో గురువారం నిర్వహించిన స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించాయి. పాఠశాలలో స్కూల్ క్యాబినెట్కు సరైన అభ్యర్థిని ఎన్నుకునే ప్రక్రియలో భాగంగా జూన్ మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ ప్రారంభం అయింది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ అర్హతను ప్రిన్సిపాల్కు సమర్పించారు. అనంతరం విద్యార్థులు తమ పోస్టల్ కోసం సుమారు గంటలపాటు ప్రచారం కూడా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ లతా, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ లూర్దు, అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఔత్సాహికులు తమ ప్రొఫైల్ను సమర్పించి మంచి ప్రసంగాలు చేశారు. అనంతరం విద్యార్థులు అందరి దగ్గరికి వెళ్లి ఓట్లు అడిగారు. పాఠశాల అభివృద్ధికి, విద్యావేత్తలకు మద్దతుగా, క్రమశిక్షణను కాపాడుకుంటామని, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని, పర్యావరణాన్ని నిలబెట్టుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల తర్వాత కింది విద్యార్థులు పాఠశాల క్యాబినెట్కు కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ లీడర్లు మరియు అసిస్టెంట్ హౌస్ లీడర్లుగా ఎన్నికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఎన్నికైన విద్యార్థులు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి ఆఫ్రిద్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు షబానా, రాణి, లలిత, నరేష్, తాతారావు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



– ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోలారపు పద్మ

ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ బి సరిత ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోలారపు పద్మ హాజరయ్యారు. అనంతరం పద్మ మాట్లాడుతూ నేడు సమాజం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నటువంటి తరుణంలో ఇంజనీర్స్ పాత్ర చాలా కీలకమని, దేశ నిర్మాణానికి అవసరమైన ప్రాజెక్టులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఎంతో కీలకమని అన్నారు. ఆనాడు హైదరాబాద్ రాజ్యానికి ప్రధాన ఇంజనీర్గా పనిచేసిన నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహుదూర్ జన్మదినంను తెలంగాణ ఇంజనీర్స్ డే గా కళాశాలలో నిర్వహించడం హర్షనీయమని, జంగ్ బహుదూర్ ఆధ్వర్యంలో నిర్మించిన నీటిపారుదల ప్రాజెక్టులు,నిర్మాణాలు నేటికీ మనుగడలో ఉన్నాయని తెలిపారు. దూర దృష్టితో నిర్మించిన నీటి ప్రాజెక్టుల వలన తెలంగాణ ప్రాంతం అంతా సస్యశ్యామలంగా ఉందని తెలంగాణ ఆర్థర్ కాటన్ గా నవాజ్ ని పిలుచుకోవాలని వారిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని నవాజ్ జంగ్ యొక్క సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి సరిత, వైస్ ప్రిన్సిపల్ ఎస్ బిందు శ్రీ, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ కె కిరణ్కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ జి. శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి రాజు, ఎస్ ఇంద్రాణి, డాక్టర్ సిహెచ్ రమేష్, టి సురేందర్, ఎస్ ఈశ్వర్, టి శ్రీకాంత్, టీ యువకుమార్, పి లక్ష్మణరావ్, వై సుజాత తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణపల్లి బ్లాక్ను సింగరేణికే కేటాయించాలి

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరిటి ప్రసాద్

– 6వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

ఇల్లందు, సూర్య(మేజర్న్యూస్)–శ్రావణపల్లి బొగ్గు బ్లాకును సింగరేణి కే కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ నరాటి ప్రసాద్ అన్నారు. జిఎం కార్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని గురువారం ప్రసాద్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలం వేయడాన్నినిరసిస్తూఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇల్లందులొ దీక్షలను విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం ఉన్న లో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు బ్లాకుల వేలం పాటలను వేగవంతం చేసి సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించకుండా వేలంపాటల్లో పాల్గొని కోల్ బ్లాకులను దక్కించుకోవాలనిహైదరాబాదులో వేలంపాటలను నిర్వహిస్తున్నదన్నారు. వేలం పాటలను రద్దుచేసి సింగరేణి ప్రాంతంలో ఉన్న బొగ్గు బ్లాకులను సింగరేణికే నామినేషన్ బేసిస్ లో కేటాయించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలొ ఎఐటియుసి జిల్లా అద్యక్షులు కంచేర్ల జములయ్య,గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, గడదాసు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, రంగాల పైడిరాజు, మసూద్ ఆలి, కలవల సిద్ధార్థ్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐలయ్య,బట్టు రవి, ఎండి నజీరూద్దీన్, షేక్ సర్వర్, కనకరాజు,ఈ నర్సింహారావు,చిక్కా శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ,సాంబమూర్తి,ఎస్కే ఖాసీం, గుడిపెల్లి భాస్కర్, ఎం వేంకటేశ్వర్లు, ఆలేం రాఘవేంద్రరావు, వడ్ల శ్రీనివాస్ ,బంటు యాదగిరి,ధారవత్ కవిత, ప్రియాంక, సుశీల తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ తో మండల రైతాంగానికి మొండిచేయి

**-లింక్ కెనాల్ ద్వారా పక్క జిల్లాకు తరలనున్న కాలువ నీరు**

**-స్థానిక రైతాంగానికి ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలని అఖిల పక్షం నేతల డిమాండ్**







జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) - సీతారామ ప్రాజెక్టు నీళ్లు జూలూరుపాడు మండల రైతాంగానికి అందించాలని అఖిల లపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంధా మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్షం నేతల రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంధా మండల కార్యదర్శి భానో ధర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతాంగం సాగు చేసుకుంటున్న భూమికి నీరు అందించే క్రమంలో రూ 8వేల కోట్లతో సీతారామ నీటి కాలువ ప్రాజెక్టును చేపట్టారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నీటిని జిల్లా ప్రజలకు అందించకుండా ఖమ్మం జిల్లాకు తరలించేందుకు వినోబా నగర్ గ్రామం వద్ద నుంచి ఏన్కూరు కు లింకు కెనాల్ నిర్మాణాన్ని చేపట్టారని, లింకు కెనాల్ నిర్మాణం చేయడం ద్వారా భద్రాద్రి జిల్లా ప్రజలకు, జూలూరుపాడు మండల ప్రజలకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడం మూలంగా తాత్సరం జరిగిందన్నారు. భద్రాద్రి జిల్లాను సస్యశ్యామలం చేయవలసిన సీతారామ ప్రాజెక్టు జిల్లా రైతులకు ప్రయోజనం చేకూర్చకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రోళ్లపాడు వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసిన పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేసారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు వారి జిల్లాల్లోని వారి ప్రాంతాలకు నీటిని తీసుకెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. లింక్ కెనాల్ ద్వారా నీటిని తరలించడం సరైనది కాదని ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగాన్ని నట్టేట ముంచే చర్య అని అభివర్ణించారు. సుమారు రూ 100 కోట్లతో సాగర్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ ను నింపేందుకు చేస్తున్న ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపివేయాలని, అదే నిధులతొ జూలూరుపాడు మండల ప్రాంత రైతాంగ భూములకి నీటిని పిల్ల కాలువ ద్వారా నిరందిస్తే జూలూరుపాడు, సుజాతనగర్, చంద్రుగొండ మండలాల్లో రైతాంగానికి పంట పండించుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు. తక్షణమే అధికారంలొ ఉన్న ప్రభుత్వ పెద్దలు జూలూరుపాడు మండలానికి నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సాగు నీరును జూలూరుపాడు మండలానికి అందించేందుకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలకు రుపకల్పన చేస్తామని తెలిపారు. అఖిలపక్షం నేతల రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఆరెం రామయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకార సంఘం చైర్మన్ చీమలపాటి భిక్షం, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజు రమేష్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ తిరువెంగళరాజు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు లకావత్ శ్రీనివాస్, ఏఐపీకేఎంఎస్ డివిజన్ అధ్యక్షురాలు కంగాల వెంకటమ్మ, ఏఐపీకేఎస్ మండల నాయకులు తోటకూరి నరేష్,ఐఎఫ్ టీయూ మండల కన్వీనర్ రాయల సిద్దు, రైతులు ముల్లపాటి సత్యనారాయణ రాజు, వెంకటేశ్వర్లు, శీను, వీరభద్రం, జవహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల ప్రైవేటీకరణ ప్రక్రియను నిలిపివేయాలి



టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్)- బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేలం ప్రక్రియను నిలిపివేయాలనిసిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామ్‌చందర్ ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణలోని సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలో భాగమైన, బొగ్గు ఉత్పత్తిలో వందేళ్లకు పైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాక్లను కేటాయించవలసిన కేంద్రం ఆదాని, అంబానీ లాంటి మిత్రులతో కుమ్మక్కై జాతీయ సంపదను దోచి పెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని విమర్శించారు. తెలంగాణలోని బొగ్గు గనుల ప్రైవేటీ కరిస్తే సింగరేణి ప్రాంతాలకు మనుగడ ఉండదని, కార్మికుల హక్కులు ధరించకపోవడంతో పాటు, తొలగింపు ప్రక్రియను వేగవంతం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ లేని తెలంగాణను చూడలేమని సింగరేణి కార్మికుల ఉద్యమం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని ,అలాంటి సింగరేణి లేకుండా చేస్తే ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర నిర్ణయంతో సింగరేణి కార్మికులు ఆందోళనకు గురి అవుతున్నారని, వీరికి కోల్ బెల్ట్ ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎంపీలు భరోసా కల్పించవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# మిర్చి నర్సీరీలను తనిఖీ చేసిన ఉద్యానవన జిల్లా అధికారి



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్ )మండల కేంద్రంలోని మిర్చినారును పెంచే నర్సరీలను గురువారం ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సూర్యనారాయణ సందర్శించి తనిఖీ చేసారు.మిర్చి నర్సరీల్లో రైతులకు నాణ్యమైన,మేలిరకం మిర్చి మొక్కలను అందించాలని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల మేరకు నర్సరీ యాజమానులు సంబంధిత రికార్డ్స్ నమోదు చెయ్యాలన్నారు. మిరప నారు పెంచే రైతు పేరు,విత్తనం కంపెనీ,లాట్ నెంబర్,ట్రేల సంఖ్య, విత్తనాలు నాటిన తేదీ, బెడ్ నెంబర్లను ఏర్పాటు చెయ్యాలని నర్సరీ యజమానులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని నర్సరీలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు.

# ప్లే కార్డులతో న్యాయవాదుల నిరసన

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని న్యాయవాది ఎమ్.రవికుమార్‌పై సిద్దిపేట టూ టౌన్ పోలీసులు దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లే కార్డ్స్‌తో గురువారం నిరసన తెలియజేశారు. న్యాయవాదిపై దాడి చేసిన పోలీస్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గాజుల రామమూర్తి, మనుబోతుల సత్యనారాయణ, షేక్ మొహమ్మద్ ఖాసిం, బి.చిరంజీవరావు, సింగూ ఉపేందర్, అరికెల రవికుమార్, మారపాక రమేష్, కాసాని రమేష్, లక్ష్మి, సరిత, ఎన్.ఉమా, రాజశేఖర్, పి.నాగేశ్వరరావు, సిహెచ్.విజయ్‌కుమార్, పాండురంగ విటల్, యాసా యుగంధర్‌నాయుడు, శ్రీధర్, వేముల మధుకర్, ఎస్.రామకృష్ణ, అంకుష్ పాష, తదితరులు పాల్గొన్నారు.



# 5వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 5వ రోజుకు చేరుకున్నాయి. కొత్తగూడెం హెడ్ ఆఫీసు ముందు నిర్వహిస్తున్న నిరాహార దీక్షల్లో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. ఇట్టి దీక్షలను ఏఐటీయూసీ యూనియన్ సలహా దారులు దమ్మాలపాటి శేషయ్య ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో బొగ్గు గనులను వేలం వేస్తుందని ఆ వేలానికి నిరసనగా అన్ని జిఎం ఆఫీసుల ముందు రిలే నిరాహారదీక్షలు నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బొగ్గుబ్లాకులను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏర్పడిన నాటినుంచి ఏఐటిచయూసి సింగరేణి కార్మికుల సమస్యలపై చేస్తున్న దశల వారి పోరాటాలల్లో భాగంగా ఈ పోరాటాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక వేల కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేసి సింగరేణికి కేటాయించనిచో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. కావున కార్మికులు ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి సిద్దంగా ఉండాలని యావత్తు సింగరేణి కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు వంగ వెంకట్, జి.వీరస్వామి, బ్రాంచ్ నాయకులు జె.గట్టయ్య, ఎస్.వి.రమణమూర్తి, క్రిస్టోఫర్, ఎస్.శ్రీనివాస్, సవేటి స్వామి, సురేంధర్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 12, జులై 2024

# సమాజ సేవ లక్ష్యంగా పనిచేస్తున్న అంగన్వాడీల పట్ల వివక్ష చూపిస్తున్న ప్రభుత్వం



**– అంగన్వాడి ఉద్యోగులకు మెరుగైన రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలి**

**– గౌరవప్రదంగా రిటైర్మెంట్ ఇవ్వండి**

**– కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపాటి రమేష్**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – అంగన్వాడీ ఉద్యోగులకు మెరుగైన రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించి ,పదవీ విరమణ అయినవారిని గౌరవపదంగా ఇంటికి పంపించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు నందిపాటి రమేష్ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం దగ్గర 6 రోజుకు చేరుకున్న అంగన్వాడీల రిలే దీక్షలకు ఆయన ముఖ్యవక్తగా హాజరయ్యారు. 6 రోజు దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న అంగన్వాడీలను బలవంతంగా ఇంటికి పంపడం అన్యాయమన్నారు. ఎన్నో నిర్బంధలతో



నిరంకుశంగా వ్యవహరించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి ఎన్నో ఆశలతో గెలిపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అంగన్వాడీలు కన్నీళ్ళతో ఇంటికి వెళ్లడం శోచనీయమన్నారు. గత 6 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో రిలే దీక్షలు ప్రారంభించిన ప్రభుత్వం స్పందించకపోవడం ఏంటని విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు బి.రమేష్ మాట్లాడుతూ ఎలాంటి వ్రాత పూర్వక ఆదేశాలు ఇవ్వకుండా విధులకు రావొద్దని అధికారులు ఎలా చెప్తారని ప్రశ్నించారు. వారి డిమాండ్స్ రిటైర్మెంట్ అయ్యే అంగన్వాడీల రెండు లక్షలు టీచర్స్‌కు హెల్పర్స్‌కు లక్ష పెంచుతూ జీవో జారీ చేయాలని ఆసరా పెన్షన్ కాకుండా అదనంగా పెన్షన్ ఐసిడిఎస్ నుంచే మంజూరు చేయాలని, వాలింటర్ రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని, జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని వారి న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి.పద్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే.సత్య, రిటైర్మెంట్ అయ్యే అంగన్వాడీలు ధారావత్ దేవుని సారమ్మ, రాజమ్మ, విజయలక్ష్మి, ఉషారాణి, సమ్మక్క, సుమలత, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విషజ్వరాల భారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**– 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య**





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజలు వర్షాకాలంలో విష జ్వరాల భారీన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య సూచించారు. గురువారం ాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ చైర్పర్సన్ సూచనతో వార్డులో ప్రజల నివాస స్థలాల మధ్యలో గుంటల్లో నీరు నిలవ ఉండకుండా ఇళ్లల్లో నీళ్ల తోటిల్లో టైర్లల్లో ఇరిగి పోయిన బకెట్లలో విరిగిపోయిన గోళ్ళలో ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా దోమల నివారణకై దోమతెరలు వాడాలని జలుబు జ్వరం వచ్చిన వెంటనే డాక్టర్ కలిసి ట్రీట్మెంట్ తీసుకొని ఆరోగ్యం వంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పి స్వరూప, అంగన్వాడి టీచర్లు భాగ్యరేఖ, శైలజ, ముంతాజ్, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటారుసరే.... ఎందుకు తొలగించారు?



**–అర్థం కాని అయోమయంలో పట్టణ ప్రజలు..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – గత పాలనలో గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపిస్తే నాటిన మొక్కలను.. చెట్లు గా మారిన వనాలను... నిర్దాక్షణంగా నరికి వేస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు....మొక్కలు నాటండి... పర్యావరణాన్ని కాపాడండి.. అంటూ హరితహారం పేరిట వర్షాకాలంలో మొక్కలు నాటాలనే నినాదాన్ని ప్రభుత్వాలు చేపడుతుంటే దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో దీనికి విరుద్ధంగా అధికారులు లక్షల రూపాయలను వెచ్చించి నాటిన మొక్కలను సంవత్సరాల తరబడి పెంచిన చెట్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. అధికారులు...ఇదిలా ఉంటే... కోనో కార్పస్ మొక్కలతో ప్రాణహాని ఉందని ఈ మొక్కలు నాటినచోట శ్వాసకోశ ఇబ్బందులతో ప్రజలకు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని కొన్ని ప్రాంతాలలో కోనో కార్పస్ మొక్కలు పెంచడాన్ని నిలిపివేసినప్పటికీ అప్పటిలో జిల్లా వ్యాప్తంగా లక్షల మొక్కలను గ్రామపంచాయతీలలో నాటారు. అనంతరం మొక్కలుగా ఉన్నప్పుడే తొలగించాలని పలుమార్లు స్థానికులు పంచాయతీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ అధికారులు మొక్కలను తొలగించలేకపోయారు. ఈ క్రమంలోనే రోడ్డు వెడల్పుల అనంతరం డివైడర్ ఏర్పాటు చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా గ్రామపంచాయతీ నిధులతో పూల మొక్కలను నాటారు.అవి కొన్నాళ్ళు పెరిగిన తర్వాత అప్పుడు పని చేసిన పంచాయతీ కార్యదర్శి పూల మొక్కలను తొలగించి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కోనో కార్పస్ మొక్కలను నాటాలని పట్టుబట్టి కోనో కార్పస్ మొక్కలను నాటారు. ఇలా నాటిన మొక్కలను తొలగిస్తూ మూడు నాలుగు సార్లు మొక్కలను నాటడం..తొలగించడం..చేసి పంచాయతీ నిధులను భారీ స్థాయిలో దుర్వినియోగం చేశారు.గ్రామపంచాయతీ ప్రజల కన్నులు కప్పి ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసినప్పటికీ ఎవరు అడిగే వారు లేకపోవడంతో అధికారులు ఆడింది ఆటగా...సాగింది ఇది ఇలా ఉంచితే... పట్టణానికి సెంట్రల్ లైటింగ్ మంజూరు అవడంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు మొక్కలు అడ్డు వస్తున్నాయని మొక్కలను తొలగిస్తేనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు సాధ్యమవుతుందని కొంతమంది అనడం కోస మెరుపు. అయినా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కాంట్రాక్టర్ తప్పకుండా ఉంటాడు నిజంగా సెంట్రల్ లైటింగ్ కు మొక్కలు అడ్డు వస్తే దాని బాధ్యత అంతా కాంట్రాక్టరే భరించి మొక్కలను తొలగిస్తాడు. ఇప్పుడు మొక్కలను తొలగించడం కోసం ప్రత్యేకంగా కాంట్రాక్టర్ ను ఏర్పాటు చేసి మొక్కలు తొలగించాల్సిన అవసరం లేదని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు.ఇలా అర్థంలేని పనులను చేపట్టి పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు దృష్టి సారించి నిధులు దుర్వినియోగానికి చెక్ పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ న్యాయవాదులకు శుక్రవారం అందజేస్తారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలియజేశారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన న్యాయవాదుల సమావేశంలో లక్కినేని మాట్లాడుతూ హెల్త్ కార్డులు రూ 2 లక్షల వరకు ఉపయోగించుకోవచ్చని డెంటల్, డెలివరీ కాస్మోటిక్సు కు హెల్త్ ఉపయోగపడదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలుపుతూ, 2019 తర్వాత కూడా నోమోదు అయిన న్యాయవాదులకు కూడా తక్షణమే హెల్త్ కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ, హెల్త్ కార్డులు రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవి చంద్ర, సాదిక్ పాషా, డి.రవికుమార్, ఎస్. ప్రవీణ్ కుమార్ మహిళా రిప్రజెంటేటివ్ ఎన్.ప్రతిభ లు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల్ని అరికట్టాలి

**-గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి**
**-పి ఓ డబ్ల్యు మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ**
**-పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం జాయింట్ సమావేశం గురువారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్(ప్రజా పందా) కార్యాలయంలో వై సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పిఓడబ్ల్యూ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్ పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై. సావిత్రి, కేచ్చెల కల్పన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న నేటికీ గ్యారెంటీలు అమలు చేయడం లేదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ పల్లెల్లో సీజనల్ వ్యాధులు ప్రబలి పేద ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులతో సతమతమవుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన మందులు లేక పరీక్షించే పరికరాలు లేక పేద ప్రజలు కార్పొరేట్ వైద్యం అందక మరణిస్తుంటే, ప్రజారోగ్యాలు కాపాడాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారి స్పందించి గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులన్నీ రద్దు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీని మేము స్వాగతిస్తున్నాం కానీ పల్లెల్లో, పట్టణాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోతూ మద్యం, డ్రగ్స్ ,గంజాయి తదితర మత్తుపదార్థాలు విచ్చలవిడిగా అమ్ముతుంటే ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడము హర్షించదగ్గ విషయమే. కానీ ప్రధాన పట్టణాలలో ఎక్స్ప్రెస్ బస్సులు రద్దు చేశారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో బస్సు కెపాసిటీకి మించి 130 మందిని బస్సుల్లో ఇరికించి, ఇరికించి ఎక్కించడం సరికాదన్నారు. సర్వీసు అయిపోయిన బస్సులను నడపడం ,బస్సుల సంఖ్యని పెంచకపోవడం సరికాదని ఎప్పటికైనా నూతన బస్సులు కొనుగోలు చేసి బస్సు సర్వీసులు పెంచి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకులు నూపా సరోజినీ, కల్లూరి పద్మ, కొండ్రు లక్ష్మి, కంగాల భూలక్ష్మి, తోడం దుర్గమ్మ, రేసు సరిత, కోరం ముత్తక్క తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథం అందించిన ఆశయాల జెండాతో తుదికంటా సాగుదాం



**- కార్మిక కర్షక వర్గ జన బాంధవుడు విశ్వనాథం.**
**- విప్లవ శ్రేణులకు ఆయన ఆదర్శం.**
**- పీడిత ప్రజల కోసం పోరాడిన ఎల్.వి. జన్మసార్ధకం.**
**- విశ్వనాథం సంతాప సభలో సాదినేని వెంకటేశ్వరరావు.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్) - కార్మిక, కర్షకవర్గ జన బాంధ వుడు అందించిన ఆశయాల జండాతో తుదికంటా సాగుదామని, విప్లవ శ్రేణులకు ఆయన ఆదర్శమని విశ్వనాథం సంతాప సభలో సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు (ఎస్.వి) అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి సీనియర్ జిల్లా నాయకులు అమరుడు ఎల్.విశ్వనాథం(ఎల్.వి)సంతాప సభ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 21 ఏరియాలో జే.సీతారామయ్య, ఎండి రాశుద్దిన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 40 ఏండ్లుగా దోపిడీ వ్యవస్థను నిర్మూ లించి ప్రజారాజ్యం సాధించేందుకు జీవితాంతం కృషి చేశాడని తెలిపారు. ఎల్.వి మీద పోలీసులు హత్యకేసులతో సహా 40 కేసులు పెట్టి నెలల తరబడి పోలీసులు లాకప్పులలో నిర్బంధించి చిత్రహింసలు పెట్టారని, జైలులో అక్రమ నిర్బంధం చేశారని, రౌడీ షిట్ తెరుస్తామని పోలీసులు హెచ్చరించినప్పటికి భయపడని ధీరోదత్తుడు విశ్వనాథమని కొనియాడారు. ఇల్లందు ఏరియాలో పనిచేసిన కాలంలో ఇండ్లులేని పేదలకు ఇండ్ల స్థలాన్ని సాధించడం వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేశాడన్నారు. మంచి నీరు, విద్యుత్, రోడ్లు సాధించాడని ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. రోంపేడు మేజర్ గ్రామ పంచాయతీకి ఉప సర్పంచ్ గా బాధ్యులు నిర్వహించారని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని ఆయన తెలిపారు. సింగరేణి కార్మిక ఉద్యమ అవస రాల కోసం ఇల్లందు నుండి కొత్తగూ డెం వచ్చిన ఎల్.వి ఆనందఖని మోటారు కార్మికుల వేతనాలు, సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. మరుడు ఎల్.వి విప్లవ ఉద్యమంలో మాణిక్యమని ఆయనకు న్యూడెమోక్రసి నుండి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఎస్.వి తెలియజేశారు. ఈ సందర్బంగా ఎల్.విశ్వనాథం చిత్ర పటానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ప్రజాపంథా మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరాతీ ప్రసాద్, సిపిఎం జిల్లా నాయకులు సయ్యద్ అబ్దుల్ నబీ, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.అనురాధ, ఎం.శ్రీనివాసు, న్యూ డెమోక్రసీ ఏరియా నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు పేర్ల మధు, టిపిఎఫ్ నాయకులు సంజీవరావు, సిఎల్సి జిల్లా ఉపాధ్యక్షులు కే.ఉమామహేశ్వరరావు, జిఎల్ బికేఎస్ నాయకులు బి.రమేష్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి.సహచరి వరలక్ష్మి, కుమారుడు క్రాంతి కుమార్, కూతురు సృజన, భూక్య హర్ష, ఊకే పద్మ, ఆదిలక్ష్మి, భయ్యా శారద, వరప్రసాద్, ఎల్.రవి, కొండపల్లి శ్రీనివాసు, చారి, రావు, ఉపేందర్రావు, రాకేష్, శ్రీను, సురేష్, ధను%శీ%జయ, భానుచందర్, రాజేందర్, రాజయ్య, దర్మయ్య, రామగిరి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బియ్యాన్ని పట్టుకున్న సిఐ బత్తుల సత్యనారాయణ



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-అర్ధరాత్రి బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల బియ్యాన్ని ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ పట్టుకున్నారు. సి ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఏపీ 28 టిసి 53 01 నెంబర్ గల వాహనంలో రూ.25 వేల విలువగల 50 బస్తాల బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో వెళ్లి పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ బత్తుల నవీన్ ను విచారించగా ఇల్లందు మండలం లచ్చగూడెం గ్రామంలో ఉన్నటువంటి బత్తుల సంతోష్ కు బియ్యం సరఫరా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. బియ్యం అక్రమ రవాణా చేస్తున్నవాహనాన్ని సీజ్ చేసి నిందితులను ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా గణేష్‌బాబు నియామకం



చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) - జిల్లా కోర్టులలో ప్రభుత్వ న్యాయవాదిగా సీనియర్ అడ్వకేట్ పాలెవెల గణేష్‌బాబును రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ప్రభుత్వ న్యాయవాదిగా నియమించిన ఏపూరి బాబురావు పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో గణేష్‌బాబును 6 నెలల వరకు కొనసాగే విధంగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో రెవెన్యూ, హౌసింగ్, ఐ అండ్ పిఆర్ మంత్రి పొంగులాటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# పశు వైద్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా పశువర్ధక శాఖ అధికారి బి.పురంధర్

జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్) - మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రాన్ని జిల్లా పశువర్ధకశాఖ అధికారి బి.పురంధర్ సందర్శించారు. పశు వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అజోల్లా అనే రకం గడ్డి జాతి ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా పురంధర్ మాట్లాడుతూ అజోల్లా అనే గడ్డి జాతి పశుగ్రాసం తినడంతో పశువుల్లో పాల ఉత్పత్తి మునుపటి కంటే ఎక్కువ ఆశించవచ్చన్నారు. ఈ గ్రాసం వాడడం ద్వారా పశువులు ఇచ్చే పాలలో వెన్న శాతం పెరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతులకు 75 శాతం రాయితీ ద్వారా అజోల్లా గడ్డి రకాన్ని అందిస్తుందన్నారు. పశు వైద్య కేంద్రంలో వైద్య అధికారి, సిబ్బందిని సంప్రదించవలసిందిగా కోరారు. అలాగే పశువులకు ముద్ద చర్మపువ్యాధి సోకకుండా టీకాలు వేసే కార్యక్రమం చేపట్టామన్నారు. జీవాలకు నీలి నాలుక వ్యాధి రాకుండా ఎల్ఎస్డి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు పశువుల చర్మంపై గడ్డలు కట్టినట్లు గుర్తించినట్లయితే టీకాలు వేయించాలన్నారు. లేనియడల పశువులు జ్వరం బారిన పడి వ్యవసాయ పనులు చేయలేక నీరసించి రైతు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. మేకలు గొర్రెలు నీలివ్యాది బారిన పడి జ్వరంతో నోటి నిండా నీలిరంగు కనిపిస్తూ చనిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లోని రైతులు జూనియర్ వెటర్నరీ డాక్టర్లను సంప్రదించి పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ పశు సంచాలకులు టి.గోపాలకృష్ణమూర్తి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ బద్దులాల్, జూనియర్ పశు వైద్యాధికారులు పూర్ణచంద్రరావు,



# పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్యం అందించాలి





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టిఎస్‌జిఆర్‌ఈఎ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాద్రి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఈజిఆర్ వెస్లీ ఆద్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా టిఎస్‌జిఆర్‌ఈఎ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఈజిఆర్ వెస్లీ మాట్లాడుతూ "పెన్షనర్ల బేసిక్ పెన్షన్ నుండి 1% మినహాయించి ఈహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్యం అందించాలన్నారు". పెండింగ్‌లో వున్న 4 వాయిదాల డిఆర్ (డియర్నెస్ రిలీఫ్) వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కమ్యూటేషన్ అమౌంట్ రికవరీని 15 సంవత్సరాలనుండి 12 సంవత్సరాలకు తగ్గించాలి. పెండింగ్ సమస్యలపై ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, 10 మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు పాపయ్య, అనీల్‌కుమార్, రాములు, భాస్కర్, భూషణ్‌రావు, వెంకన్న, బ్రహ్మారావు, షాబుద్దీన్‌ఖాన్, అజయ్‌కుమార్, సూర్యనారాయణ, ఖాసీం, రాములు, ముత్తయ్య, చారి, శాంతకుమారి, నరసింహారావు, సుధాకర్ రావు, రాజేంద్రకుమార్, ఆనందకుమార్, అజరయ్య, మోహన్ రావు, ప్రసాదరావు, తిరుపాలు, నిజాముద్దీన్, గులాం అహ్మద్, ఆయా మండలాల నుండి 90 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

# అక్రమ బియ్యాన్ని పట్టుకున్న సిఐ బత్తుల సత్యనారాయణ



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–అర్ధరాత్రి బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల బియ్యాన్ని ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ పట్టుకున్నారు. సి ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఏపీ 28 టిసి 53 01 నెంబర్ గల వాహనంలో రూ.25 వేల విలువగల 50 బస్తాల బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో వెళ్లి పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ బత్తుల నవీన్ ను విచారించగా ఇల్లందు మండలం లచ్చగూడెం గ్రామంలో ఉన్నటువంటి బత్తుల సంతోష్ కు బియ్యం సరఫరా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. బియ్యం అక్రమ రవాణా చేస్తున్నవాహనాన్ని సీజ్ చేసి నిందితులను ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా గణేష్‌బాబు నియామకం



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కోర్టులలో ప్రభుత్వ న్యాయవాదిగా సీనియర్ అడ్వకేట్ పాలెవెల గణేష్‌బాబును రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ప్రభుత్వ న్యాయవాదిగా నియమించిన ఏపూరి బాబురావు పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో గణేష్‌బాబును 6 నెలల వరకు కొనసాగే విధంగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో రెవెన్యూ, హౌసింగ్, ఐ అండ్ పిఆర్ మంత్రి పొంగులాటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# కార్మికుల నుండి పీనల్ రెంట్ నిలుపుదల చేయాలి

**– శిథిలావస్థలో ఉన్న క్వాటర్స్‌లో మరమత్తులు చేపట్టాలి**

**– ఏరియా జిఎం శాలెంరాజుతో చర్చించిన ఎండి.రజాక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని డబల్ క్వార్టర్స్ ఉన్న కార్మికుల నుండి పీనల్ రెంట్ రెంట్ నిలుపుదల చేయాలని ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ కొత్తగూడెం ఏరియా జి.ఎం శాలెంరాజును కోరారు. గురువారం జిఎం ఆఫీస్‌లో జిఎంని కలిసి కార్మికుల డబల్ క్వార్టర్స్ కు సంబంధించిన సమస్యలపై మాట్లాడారు. ప్రస్తుతం కొత్తగూడెం ఏరియాలో ఉన్న ఈ క్వార్టర్స్ 70 నుండి 80 సం "వత్సరాల పాత కాలం నాటివి, ఇవి కౌన్సిలింగ్, నాన్ కౌన్సిలింగ్ ద్వారా ఉద్యోగులకు కేటాయించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కార్మికులు కౌన్సిలింగ్ ద్వారా తీసుకున్న క్వార్టర్స్ రిపేర్ చేయించి అందులో పోయేసరికి 6 నెలల నుండి సంవత్సరం పడుతున్నందున పాత క్వార్టర్, కౌన్సెలింగ్ ద్వారా వచ్చిన క్వార్టర్ వీరి పేరు మీదనే ఉండడంతో డబల్ క్వార్టర్ ఉందని యాజమాన్యం దీనిని పరిగణలోకి తీసుకొని కొన్ని వేల రూపాయల వరకు కార్మికుల వద్ద పీనల్ రెంట్ వసూలు చేయుచున్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారులతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేయాలని, కొత్తగూడెం ఏరియాలో 72 మంది కార్మికులున్నారు. వారికి ఒక అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ, ఈ సమస్యను యాజమాన్యం దృష్టికి, ఐఎన్టీయూసీ అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు. దీనికి కొత్తగూడెం ఏరియా జిఎం స్పందిస్తూ ఈ యొక్క సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని, అలాగే డి.వై.జిఎం పర్సనల్ శివకేశవరావుకు తెలియచేశారు.



# జర్నలిస్టు చరణ్ పై పోలీసుల దాడికి వ్యతిరేకంగా నిరసన

**– రక్షణ కల్పించాలని డిఎస్పి అబ్దుల్ రెహమాన్‌కు వినతి**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో డిఎస్సీ అభ్యర్థుల ఆందోళనను కవర్ చేస్తున్న జీ–టీవీ జర్నలిస్టు చరణ్‌పై పోలీసుల దాడినీ నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు గురువారం ఆందోళనలు చేపట్టాయి. దీనిలో బాగంగా జిల్లాలో జి–టివి జర్నలిస్టు, కెమెరామెన్‌పై దాడులను జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జర్నలిస్టులపై దాడులు నిరసిస్తూ, విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరుతూ కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్‌కు వినతి పత్రం సమర్పించారు. విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కల్లోజి శ్రీనివాస్, ఉదయం రిపోర్టర్ ఇమంది ఉదయ్‌కుమార్, ఏబీఎన్ రిపోర్టర్ రాజేష్, జీ–తెలుగు రిపోర్టర్ శేఖర్, బిగ్ టీవీ రిపోర్టర్ నాగేశ్వరరావు, ప్రైమ్ 9 రిపోర్టర్ కలీం, సాక్షి టీవీ రిపోర్టర్ శివ, స్వతంత్ర టీవీ రిపోర్టర్ కవటం శ్రీనివాస్, గౌస్, పబ్లిక్ న్యూస్ రిపోర్టర్ ఉమాకాంత్ పాల్గొన్నారు.



# పశు వైద్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా పశువర్ధక శాఖ అధికారి బి.పురంధర్

జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రాన్ని జిల్లా పశువర్ధకశాఖ అధికారి బి.పురంధర్ సందర్శించారు. పశు వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అజోల్లా అనే రకం గడ్డి జాతి ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా పురంధర్ మాట్లాడుతూ అజోల్లా అనే గడ్డి జాతి పశుగ్రాసం తినడంతో పశువుల్లో పాల ఉత్పత్తి మునుపటి కంటే ఎక్కువ ఆశించవచ్చన్నారు. ఈ గ్రాసం వాడడం ద్వారా పశువులు ఇచ్చే పాలలో వెన్న శాతం పెరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతులకు 75 శాతం రాయితీ ద్వారా అజోల్లా గడ్డి రకాన్ని అందిస్తుందన్నారు. పశు వైద్య కేంద్రంలో వైద్య అధికారి, సిబ్బందిని సంప్రదించవలసిందిగా కోరారు. అలాగే పశువులకు ముద్ద చర్మపువ్యాధి సోకకుండా టీకాలు వేసే కార్యక్రమం చేపట్టామన్నారు. జీవాలకు నీలి నాలుక వ్యాధి రాకుండా ఎల్ఎస్డి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు పశువుల చర్మంపై గడ్డలు కట్టినట్లు గుర్తించినట్లయితే టీకాలు వేయించాలన్నారు. లేనియడల పశువులు జ్వరం బారిన పడి వ్యవసాయ పనులు చేయలేక నీరసించి రైతు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. మేకలు గొర్రెలు నీలివ్యాది బారిన పడి జ్వరంతో నోటి నిండా నీలిరంగు కనిపిస్తూ చనిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లోని రైతులు జూనియర్ వెటర్నరీ డాక్టర్లను సంప్రదించి పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ పశు సంచాలకులు టి.గోపాలకృష్ణమూర్తి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ బద్దులాల్, జూనియర్ పశు వైద్యాధికారులు పూర్ణచంద్రరావు,

